

# మనం

తూర్పు పశ్చిమ, కృష్ణ జిల్లాలు

గురువారం 08- 05 - 2025

4 పేజీలు



# కృష్ణాజిల్లాను సువర్ణ జిల్లాగా మారుస్తాం...

- మంత్రులు వాసంశెట్టి సుభాష్, కొల్లు రవీంద్ర
- జిల్లాలో నియోజకవర్గాల అభివృద్ధిపై....గుడివాడలో సమీక్షా సమావేశం...
- నియోజకవర్గాల సమస్యలను మంత్రుల దృష్టికి తీసుకువచ్చిన.....
- ఎమ్మెల్యేలు వెనిగండ్ల రాము, కాగిత కృష్ణ ప్రసాద్, వర్ల కుమార్ రాజా...
- ప్రాముఖ్యత కలిగిన గుడివాడ సమస్యలపై ప్రత్యేక దృష్టి పెట్టాలి.....
- ఎమ్మెల్యే వెనిగండ్ల రాము
- రివ్యూ సమావేశాలతో నియోజకవర్గాల సమస్యలు పరిష్కారం అవుతాయి....
- ఎమ్మెల్యేలు కుమార్ రాజా, కృష్ణ ప్రసాద్





**గుడివాడ మే 7 మనం ప్రతినిధి :** ఎంతో ప్రాముఖ్యత కలిగిన కృష్ణాజిల్లాను.... కూటమి ప్రభుత్వంలో సువర్ణ జిల్లాగా అభివృద్ధి చేస్తామని ఇన్చార్జి మంత్రి వాసంశెట్టి సుభాష్, మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. కృష్ణాజిల్లాలోని నియోజకవర్గాల అభివృద్ధిపై గుడివాడ ఆఫీసర్స్ క్లబ్లో..... ఇంచార్జ్ మంత్రి వాసంశెట్టి సుభాష్, మంత్రి కొల్లు రవీంద్ర నేతృత్వంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. సమావేశంలో గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము, పామర్రు ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా, పెడన ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్.... పాల్గొని తమ నియోజకవర్గాల్లోని సమస్యలు మంత్రుల దృష్టికి తీసుకువచ్చారు. ముఖ్యంగా గుడివాడ నియోజకవర్గంలో రోడ్లు, కాల్వలు, ఇతర ప్రధాన సమస్యలను మంత్రుల దృష్టికి తీసుకువచ్చిన ఎమ్మెల్యే వెనిగండ్ల రాము..... నియోజకవర్గంలో ఆక్వా రైతుల ఎదుర్కొంటున్న ఇబ్బందులను వివరించారు. గుడివాడ ప్రాముఖ్యతను దృష్టిలో ఉంచుకొని నియోజకవర్గంలో సమస్యలను పరిష్కరించడమే కాకుండా..... అభివృద్ధికి నిధులు మంజూరు అయ్యేలా మంత్రులు సహకరించాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము విజ్ఞప్తి చేశారు. అనంతరం ఎమ్మెల్యేలు కృష్ణ ప్రసాద్, కుమార్ రాజా, తమ నియోజకవర్గాల్లోని సమస్యలు మంత్రులు దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా కృష్ణాజిల్లా ఇన్చార్జి మంత్రి వాసంశెట్టి సుభాష్ మీడియాతో మాట్లాడుతూ..... 11 నెలల కూటమి ప్రభుత్వంలో అభివృద్ధి మరియు సంక్షేమం సమపాళ్లలో జరుగుతుందన్నారు. అమరావతి రాజధాని నిర్మాణానికి కూటమి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 49 వేల కోట్ల నిధులతో ప్రత్యేకంగా అభివృద్ధి పనులు జరుగుతున్నాయని మంత్రి సుభాష్ వివరించారు. ప్రపంచ స్థాయి రాజధాని నిర్మాణంలో మనమందరం భాగస్వామ్యం కావాలని మంత్రి సుభాష్ పిలుపునిచ్చారు. మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ... కృష్ణాజిల్లా సమగ్ర అభివృద్ధికే సమీక్షా సమావేశాలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ సమావేశంలో జిల్లాలోనీ నియోజకవర్గాల సమస్యలపై దృష్టి పెట్టామన్నారు. కొన్ని కారణాలతో కొందరు సభ్యులు హాజరు కాలేదని రవీంద్ర వివరించారు. ప్రజలకు నష్టం కలిగించే ఏటువంటి కార్యక్రమాన్ని కూటమి ప్రభుత్వం ప్రోత్సహించదనీ.... ప్రజా శ్రేయస్సే తమ ప్రభుత్వ లక్ష్యమని మంత్రి రవీంద్ర ఉద్ఘాటించారు. ముఖ్యంగా జిల్లాలోని ఏడు నియోజకవర్గాల సమస్యల పరిష్కారం.... రైతుల సంక్షేమానికి తాము అన్ని విధాలా కృషి చేస్తున్నామని మంత్రి రవీంద్ర పేర్కొన్నారు. ఎమ్మెల్యే వెనిగండ్ల రాము మాట్లాడుతూ జిల్లాస్థాయి సమావేశంలో... తమ సమస్యలు చెప్పుకునే అవకాశం వచ్చిందన్నారు. ఐదు ఏళ్లుగా నియోజకవర్గంలో నాశనమైనా వ్యవస్థలను గాడిలో పెట్టాలని విజ్ఞప్తి చేశారు. ప్రధానంగా రోడ్ల అభివృద్ధి, ఆక్వా రైతుల సంక్షేమం, రైతాంగ శ్రేయస్సును దృష్టిలో ఉంచుకొని పలు అంశాలను మంత్రుల దృష్టికి తీసుకువెళ్లానని రాము పేర్కొన్నారు. పెడన ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ... సమావేశంలో తమ నియోజకవర్గంలోని సమస్యలను మంత్రులు దృష్టికి తీసుకు వచ్చినట్లు చెప్పారు. సమస్యల పరిష్కారానికి మంత్రులు పలు సూచనలు సలహాలు చేశారన్నారు. నియోజకవర్గాల సమస్యలపై ఇలా సమీక్ష సమావేశాలు నిర్వహించడం మంచి పరిణామం కృష్ణ ప్రసాద్ పేర్కొన్నారు. జిల్లా అభివృద్ధికి కూటమి ప్రభుత్వంలో అందరితో కలిసి ముందుకు వెళతామని ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ స్పష్టం చేశారు. పామర్రు ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా మాట్లాడుతూ.... ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా కూటమి ప్రభుత్వంలో ప్రతి ఒక్కరం పని చేస్తున్నామన్నారు. ప్రజల సమస్యల పరిష్కారానికి రివ్యూ సమావేశాలు ఎంతో దోహదం చేస్తాయన్నారు. జిల్లా అభివృద్ధితో పాటుగా పామర్రు అభివృద్ధికి కూటమి ప్రభుత్వం ఎంతో ప్రాధాన్యత ఇస్తుందని కుమార్ రాజా ఉద్ఘాటించారు. ఈ సమీక్ష సమావేశంలో గుడివాడ ఆర్డిఓ బాలసుబ్రమణ్యం, కమిషనర్ సింహాద్రి మనోహర్, ఎన్టీఆర్ స్టేడియం కమిటీ వైస్ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు, సీనియర్ టిడిపి నాయకులు పిన్నమనేని బాబ్జి, జనసేన ఇన్చార్జి బూరగడ్డ శ్రీకాంత్, గుడివాడ టిడిపి అధ్యక్షుడు దింట్యాల రాంబాబు, రూరల్ మండల అధ్యక్షుడు వాసే మురళి, మార్కెట్ యార్డ్ చైర్మన్ చాట్రగడ్డ రవి, టిడిపి నాయకులు లింగం ప్రసాద్, చేకూరు జగన్మోహన్రావు, పలువురు కూటమి నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

## పహల్గాంలో ఉగ్రమూకల చర్యకు ప్రతిచర్య "ఆపరేషన్ సిందూర్"



పర్యాటకుల మరణానికి కారణమైన వారిపై ప్రతీకారం తీర్చుకోవడం

నిజమైన నివాళిగా భావిస్తున్నాం

ఉగ్రవాదం అంతం కావడమే అంతిమ లక్ష్యం కావాలి

కందుల దుర్గేష్, రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రివర్యులు

**విజయవాడ మే 7 మనం ప్రతినిధి :** అందమైన ప్రదేశాలను చూసి ఆస్వాదించేందుకు, ఆహ్లాదమైన వాతావరణంలో గడిపేందుకు వెళ్లిన అమాయకులైన పర్యాటకులను అన్యాయంగా పొట్టనబెట్టుకున్న ఉగ్రమూకల చర్యకు ప్రతిచర్యే "ఆపరేషన్ సిందూర్" అని పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ తెలిపారు.. పహల్గామ్ దాడికి భారత్ ప్రతీకారం తీర్చుకోవడం గర్వంగా ఉందని పేర్కొన్నారు. భారత సాయుధ బలగాలు ఉగ్రవాద శిబిరాలపై మెరుపుదాడి చేసి గట్టి సమాధానమిచ్చాయని, తీవ్రవాదంపై భారత ఉక్కు సంకల్పానికి ఇది ఒక నిదర్శనం అని వెల్లడించారు. ఈ సందర్భంగా భారత సైన్యానికి వందనం అని పేర్కొన్నారు. కశ్మీర్ లోని అనంత్ నాగ్ జిల్లాలోని ప్రసిద్ధ పర్యాటక ప్రాంతమైన బైసరన్ లోయలో ఉగ్రమూకల విచక్షణ రహిత కాల్పులతో పహల్గాంలో అన్యాయంగా ఎంతో మంది భారతీయ స్త్రీల నుదటన సింధూరం లేకుండా చేసిన బాధిత పర్యాటకుల ఆత్మలకు ఈ దాడితో శాంతి చేకూరుతుందని ఆశిస్తున్నానని తెలిపారు. ఈ దాడి పర్యాటకులపై కాదు, భారత్ పై జరిగిన దాడిగా భావిస్తున్నామన్నారు.. అమాయకులైన పర్యాటకులను బలిగొన్న ఘటన హృదయ విదారకమైనదని, దేశ సమగ్రతకు, ఐక్యతకు చిచ్చుపెట్టాలని చూస్తే సహించబోమని తెలిపారు. చేసిన పాపానికి పాకిస్థాన్ తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు..యావత్ భారతదేశం ఉగ్రవాదుల దుశ్చర్యను ఖండించాల్సిన సమయం ఇదని... భారత సైన్యానికి అండగా నిలవాల్సిన తరుణమని పిలుపునిచ్చారు... భారతదేశ ఐక్యతను ఉగ్రవాదం విచ్ఛిన్నంచేయలేదని ప్రతి ఒక్కరూ గుర్తు పెట్టుకోవాలని సూచించారు.. అందరూ ఏకతాటిపై నిలిచి ఉగ్రవాదాన్ని తిప్పికొట్టాలని, దేశ సార్వభౌమత్వాన్ని కాపాడుకుందాం.. ఉగ్రవాదుల దాడుల నుంచి దేశ పౌరులను రక్షించుకుందామని పిలుపునిచ్చారు...

***భారత్ మాతా కీ జై... జై జవాన్ అని మంత్రి దుర్గేష్ నినదించారు.***

## వాయిదా పడ్డ ప్రెస్ క్లబ్ ఎన్నికలు

**రాజమహేంద్రవరం, మే 7, మనం న్యూస్ :** ప్రెస్ క్లబ్ సభ్యుల నియామకం అభ్యర్థుల నేపథ్యంలో ఎట్టకేలకు గందరగోళానికి తెరపడింది. జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి, సమాచార శాఖ చొరవతో బాధిత విలేకరులకు న్యాయం జరిగే విధంగా విచారణ చేపట్టిన తర్వాతనే ఎలక్షన్ జరపాలని కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. ఈ నేపథ్యంలో బుధవారం సాయంత్రం సమాచార హక్కు సంబంధిత ఉద్యోగి ప్రెస్ క్లబ్ గోడకు నోటీసులు అంటించారు. నోటీసులు తీసుకోవాల్సిన అర్హత కమిటీ ఆ సమయంలో అందుబాటులో లేకపోవడంతో గోడకు అంటించినట్లుగా అధికారి చెప్పారు. ఈనెల 18వ తారీకు జరగాల్సిన ఎలక్షన్లలో చాలామంది అర్హులైన జర్నలిస్టులకు సభ్యులకు సభ్యత్వాలు ఇవ్వడంలో జాప్యం జరిగిందని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లిన బాధిత విలేకరులు గ్రీవెన్స్ లో ఫిర్యాదు చేసిన నేపథ్యంలో విచారణ చేపట్టిన కలెక్టర్ బాధితులకు న్యాయం జరిగే విధంగా ఎలక్షన్ పోస్ట్ ఫోన్ చేయడం జర్నలిస్టులో ఆనందాన్ని వ్యక్తం చేసింది.. తదుపరి విచారణ చేపట్టి సభ్యులందరికీ న్యాయం జరిగే విధంగా చర్యలు తీసుకున్న తర్వాతనే ఎలక్షన్ జరపాలని నోటీసులో పేర్కొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారంలో అధికారులు జవాబుదారీగా పనిచేయాలి

ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ సూచన

ప్రజల కోసమే ప్రజా దర్బార్ - ఎంపీ పుట్టా మహేష్ కుమార్.



**ఏలూరు,మే 7,మనం బ్యూరో:** ప్రజా సమస్యల పరిష్కారంలో ప్రభుత్వ శాఖల అధికారులు ప్రజలకు జవాబుదారీగా పని చేయాలని ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ సూచించారు. ఏలూరు శాంతినగర్ లోని ఎంపీ క్యాంపు కార్యాలయంలో బుధవారం 'ప్రజా దర్బార్' నిర్వహించారు. పార్లమెంట్ నియోజకవర్గం నలుమూలల నుంచి వచ్చిన ప్రజల నుంచి ఎంపీ పుట్టా మహేష్ కుమార్ అర్జీలు స్వీకరించారు. ప్రతి ఒక్కరి సమస్యలను సావధానంగా విని, సాధ్యమైనంత త్వరగా పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ భరోసా కల్పించారు. తక్షణమే స్పందించిన ఎంపీ మహేష్ కుమార్ అప్పటికప్పుడు అధికారులకు ఫోన్ చేసి సమస్యలను వారికి వివరించి, పరిష్కరించాలని సూచించారు. సుదూర ప్రాంతాల నుంచి వ్యయ ప్రయాసలకు ఓర్చి కార్యాలయానికి వచ్చిన ప్రజలు ఇచ్చిన అర్జీలను తమ సిబ్బంది ఆన్లైన్ చేస్తారని ఎంపీ మహేష్ కుమార్ తెలిపారు. ఎప్పటికప్పుడు సమస్యల పరిష్కారానికి సంబంధించిన పురోగతిని అర్జీదారులకు ఫోన్ చేసి సమాచారం అందిస్తారని ఎంపీ పేర్కొన్నారు. తాను లేని సమయంలో కూడా కార్యాలయంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన విభాగం ద్వారా అర్జీలు స్వీకరిస్తున్నట్లు ఎంపీ స్పష్టం చేశారు. పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలోని ప్రజలు ఎప్పుడైనా తన క్యాంపు కార్యాలయానికి వచ్చి సేవలు వినియోగించుకోవాలని ఎంపీ మహేష్ కుమార్ సూచించారు.

## శ్రీ మావుళ్ళమ్మ అమ్మవారి శాశ్వత నిత్యాన్నదానానికి విరాళం అందజేత



**భీమవరం , మే 7,మనం బ్యూరో :** శ్రీ మావుళ్ళమ్మ అమ్మవారి శాశ్వత నిత్యాన్నదాన%శీ% కి గ్రంధి చంద్ర వెంకట సాయినాథ్ పద్మ దంపతులు లక్ష వేయి నూట పదహారు రూపాయలు %ళి101116రి% విరాళంగా అందచేసినారు. ఆలయ అర్చకులు కొప్పేశ్వరరావు వీరికి పూజలు నిర్వహించారు ఆలయ సహాయ కమిషనర్ బుద్ధ మహాలక్ష్మి నగేష్ వీరికి శేషవస్త్రం ప్రసాదం ఫోటో అందచేసినారు.

## పాలకొల్లులో 250 కోట్లతో 220 కె.వి విద్యుత్ సబ్‌స్టేషన్ మంజూరు చేస్తా













- విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ హామీ.

**పాలకొల్లు, మే 7, మనం ప్రతినిధి** పాలకొల్లు నియోజకవర్గంలో విద్యుత్తు కష్టాలు, బాధలు శాశ్వతంగా తీరేలా రూ 250 కోట్లతో 220 కేవీ విద్యుత్ సబ్స్టేషన్ ను మంజూరు చేస్తానని, త్వరలోనే దీని నిర్మాణ పనులు మొదలవుతాయని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ హామీ ఇచ్చారు. మంత్రి రామానాయుడు పాలకొల్లు నియోజకవర్గానికి 220 కే.వి విద్యుత్ సబ్ష్టేషన్ మంజూరు చేయాలని మంత్రిని కోరగా ఆయన పై విధంగా స్పందించారు. పాలకొల్లు రూరల్ నాగరాజు పేటలో 2.83 కోట్లతో నిర్మించిన 33/11 కేవీ విద్యుత్ సబ్ష్టేషన్ ను మంత్రులు రవికుమార్, రామానాయుడు, కేంద్రమంత్రి శ్రీనివాస్ వర్మ, జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తదితరులు కలిసి ప్రారంభించారు. అంతకుముందు పాలకొల్లు పట్టణ 26 వార్డు బెజవాడ కోడు పై 42.23 లక్షలతో వంతెనకు, కొంతేరు గ్రామంలో ఆవ మీడియం డ్రైన్ పై రూమ్ 31 లక్షలతో గ్రావెల్ రహదారి, మరో 29 లక్షలతో గ్రావెల్ రహదారి, 31 లక్షలతో డ్రైన్ త్రవ్వకం పనులకు మంత్రులు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన ప్రాంతాల్లో ప్రజలు ఘన స్వాగతం పలికారు. మహిళలు హారతులు ఇచ్చారు. పలువురు పూలమాలతో ముంచేత్తారు. పెద్ద సంఖ్యలో రైతులు, మహిళలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాగరాజు పేట వద్ద జరిగిన బహిరంగ సభలో రవికుమార్ మాట్లాడుతూ విద్యుత్ విషయంలో ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చంద్రబాబు వారం వారం సమీక్షలు జరుగుతూ తగిన ఆదేశాలు ఇస్తున్నారని చెప్పారు. ముఖ్యంగా వ్యవసాయ రైతులతోపాటు ఆక్వా రంగానికి ఇస్తున్నామని చెప్పారు. మంత్రి రామానాయుడు గురించి మాట్లాడుతూ ఇటువంటి ఎమ్మెల్యే ఉండడం ఈ నియోజకవర్గ ప్రజల అదృష్టం అన్నారు. గత జగన్ ఐదేళ్ల పాలనలో ఇరిగేషన్ వ్యవస్థను పట్టించుకోలేదని, ముఖ్యంగా మా ప్రాంతంలో గల నాగార్జునసాగర్ పై ఆధారపడిన కాలవలకు రూపాయి ఖర్చు పెట్టడం గాని, గుండ్లకమ్మ ప్రాజెక్టు గేట్లు విరిగిన పట్టించుకోవడం గానీ జరగలేదన్నారు. లక్ష ఎకరాలకు నీటి ఇబ్బందులు ఎదురయ్యాయని, కేవలం ఇసుక దోపిడీ ద్వారా 1000 కోట్లు దోచుకున్నారని మంత్రి ఆరోపించారు. ఇరిగేషన్ మంత్రిగా రామానాయుడు బాధ్యతలు చేపట్టిన వెంటనే కాలువల పనులను చేపట్టడంతోపాటు గేట్లను ఏర్పాటు చేశారని, మూడు టీఎంసీల నీరు నిలవ ఉండేలా చర్యలు తీసుకోవడంతో సమృద్ధిగా నీరు అందిందని 20 లక్షల చేప పిల్లలు వేసుకున్నారని తెలిపారు. కేంద్రమంత్రి శ్రీనివాస్ వర్మ మాట్లాడుతూ రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి సంక్షేమానికి కేంద్రం అండగా నిలుస్తుంది అన్నారు. పాలకొల్లు నియోజకవర్గం అభివృద్ధికి నా వంతు కృషి ఉంటుందన్నారు. మంత్రి రామానాయుడు మాట్లాడుతూ గత టిడిపి ప్రభుత్వంలో ప్రజల అవసరాలకు అనుగుణంగా విద్యుత్తు వినియోగం పెరిగేలా ఐదు విద్యుత్ సబ్ష్టేషన్లు ప్రారంభించడం జరిగిందన్నారు. 133 కెవి విద్యుత్ సబ్‌స్టేషన్ మంజూరైన గత వైసిపి ప్రభుత్వం నిర్లక్ష్యంతో ఒక్క అడుగు ముందుకు పడలేదు అన్నారు. గత ఐదేళ్లలో ఒక్క విద్యుత్ సబ్ష్టేషన్ నిర్మాణం కాలేదన్నారు. పనిచేయని వైసీపీ నాయకులు అవసరమా అని ప్రశ్నించారు. పని చేసే ప్రభుత్వానికి, నాయకులకు అండగా నిలవాలని కోరారు.సత్యమే గెలుస్తుంది అంటూ గాలి జనార్దన్ రెడ్డి శిక్ష నిరూపించిందన్నారు. విలువల కోసం పోరాడిన పార్టీ తెలుగుదేశమని, రాష్ట్ర సంపద దోపిడీ, లూటీ పై నాటి చంద్రబాబు పోరాటం ఫలించిందన్నారు. ప్రజాహితం కోసం, జాతి సంపదను కాపాడుకోవడం కోసం తెలుగుదేశం పార్టీ పనిచేస్తుందన్నారు. ఓబులాపురం గనుల అక్రమ తవ్వకాల్లో గాలి జనార్దన్ రెడ్డికి ఏడేళు జైలు శిక్షతో జగన్ ముఠా గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయని మంత్రి తెలిపారు.రాజకీయ ముసుగులో నేరస్తులు ఉండడానికి ప్రజలు సీరియస్ గా గమనించి అటువంటి వారిని బహిష్కరించాలన్నారు. జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, మాజీ ఎమ్మెల్సీ అంగర రామ్మోహన్, మాజీ ఎమ్మెల్యే మంతెన రామరాజు, ఆర్డీవో దాసిరాజు, విద్యుత్ శాఖ ఎస్. ఈ ఏ రఘునాధ బాబు, టెక్నికల్ ఈఈ ఝాన్సీ, ఈ ఈ బీ రఘు, ఏడీఈ రామకృష్ణ, తాసిల్దార్ దుర్గాప్రసాద్, మున్సిపల్ కమిషనర్ పార్థసారథి, నాయకులు కోడి విజయభాస్కర్, పాముల రజిని కుమార్, పెచ్చెట్టి బాబు, జీవి, గొట్టుముక్కల సూర్యనారాయణ రాజు, బోనం నాని, ఉన్నమట్ల కబర్ధి, ఎర్రం శెట్టి పద్మారావు, జక్కంపూడి కుమార్, కొల్లి కొండ ప్రసాద్, తుల రామలింగేశ్వరరావు, కర్నేనిరోజారమణి కర్నేని గౌరీ నాయుడు, ధనాన్ని ప్రకాష్, మండాది అవినాష్, పొట్నూరి శ్రీనివాస్, అల్లం తాతాజీ, మీసాల రాము, బోనం నరసయ్య, శిడగం సూరి, విన్నకోట గోపి, బాబు నాయుడు, సామంతులు సత్యనారాయణ, పెనుమత్స సాయిరాజు, పెనుమత్స సత్యనారాయణ రాజు, దిండి లక్ష్మణ్ యాదవ్, అంబటి శేషగిరి, జోగు బాలయ్య, దుర్గ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# స్ఫూర్తిదాయకం డా చల్లా సత్యవాణి

- సరస్వతీ నది పుష్కర క్షేత్ర దర్శిని పుస్తకావిష్కరణలో వక్తలు

**రాజమహేంద్రవరం, మే 7 మనం న్యూస్ :** ఆధ్యాత్మిక రచన వ్యాసంగం చేస్తూ, ఉచితంగా పుస్తక వితరణ చేస్తున్న డా (మేజర్) చల్లా సత్యవాణి సేవలు స్ఫూర్తిదాయకమని పలువురు కొనియాడారు. ఈనెల 15నుంచి 26వ తేదీ వరకు సరస్వతి నది పుష్కరాలు జరుగనున్న నేపథ్యంలో డా. సత్యవాణి రచించిన సరస్వతీ నది పుష్కర క్షేత్ర దర్శిని పుస్తకావిష్కరణ సభ స్థానిక సరస్వతి ఘాట్ లోని శ్రీ జ్ఞాన సరస్వతి ఆలయ ప్రాంగణంలో బుధవారం నిర్వహించారు. ఈ పుస్తకాన్ని శ్రీ జ్ఞాన సరస్వతి ఆలయ వ్యవస్థాపకులు తోట సుబ్బారావు ఆవిష్కరించారు. మహా మహోపాధ్యాయ, శాస్త్రనిధి, రాష్ట్రపతి సమ్మానిత విశ్వనాథ గోపాలకృష్ణశాస్త్రి గౌరవ అధ్యక్షులుగా పాల్గొంటూ గూగుల్ లో వెతికితే లభించే విశేషాలను క్రోడీకరించి పుస్తకం తయారు చేసే పరిస్థితులు వచ్చాయని, అయితే డా సత్యవాణి ఏ క్షేత్రం దర్శించినా అక్కడి అనుభవాలను, అక్కడ దర్శించాల్సిన ప్రదేశాలు, అక్కడికి ఎలా వెళ్ళాలి వంటి విషయాలన్నీ తెలియజేస్తూ రచనలు చేసి పుస్తకంగా తీసుకురావడం ఆమె ప్రత్యేకతగా పేర్కొన్నారు. వాటిని ఉచితంగా పంపిణీ చేయడం అభినందనీయమన్నారు. అదేరీతిలో సరస్వతి నది పుష్కరాల నేపథ్యంలో సరస్వతి నది ఎక్కెడక్కడ అంతర్వాహినిగా ప్రవహిస్తోంది, దాని తీరంలోని క్షేత్రాలు వంటి విషయాలన్నీ పొందుపరుస్తూ పుస్తకరూపం తెచ్చినందుకు అభినందించాలన్నారు. లెక్చరర్ గా పదవి విరమణ చేసి 25ఏళ్ళు కావడం, రచన వ్యాసంగాన్ని





పాతికేళ్ళు పూర్తవడం ఈ పాతికేళ్లలో 40పుస్తకాలు రచించడం గొప్ప విషయంగా పేర్కొన్నారు. డా సత్యవాణి ఇంకా మరిన్ని పుస్తకాలను రచించాలని అయన ఆకాంక్షించారు. రాజమహేంద్రి విద్యాసంస్థల కరస్పాండెంట్ టికె విశ్వేశ్వర రెడ్డి అధ్యక్షత వహిస్తూ, డా సత్యవాణి రాజమహేంద్రి మహిళా కాలేజీ ప్రిన్సిపాల్ గా పనిచేసి కళాశాల ఉన్నతికి పాటుపడ్డారని, మానేసి వెళ్లిపోతుంటే, కుదరదని ఒప్పించి, డైరెక్టర్ గా పెట్టుకున్నామని తెలిపారు. ఆమె రచించిన పుస్తకాలన్నీ ఎంతో విలువైన సమాచారంతో అన్ని విషయాలు పొందుపరిచి ఉంటాయన్నారు. ఆ పుస్తకం పట్టుకుని వెళ్లి, సులువుగా యాత్ర చేసి వచ్చేయవచ్చన్నారు టూరిజం ప్యాకేజి టూర్లకు ఆమె పుస్తకాలు ఎంతగానో దోహదం చేస్తాయని అయన చెబుతూ మంత్రి దుర్గేష్ దృష్టికి తీసుకెళ్లి టూరిజం వాళ్ళ దగ్గర డా సత్యవాణి పుస్తకాలన్నీ అందుబాటులో ఉంచేలా చూస్తానని ఆయన అన్నారు. కందుకూరి రాజ్యలక్ష్మి మహిళా కళాశాల విశ్రాంత ప్రిన్సిపల్ డా చల్లా హైమావతి ఆత్మీయ అతిథిగా పాల్గొంటూ రాజ్యలక్ష్మి కాలేజీలో, డా సత్యవాణి లెక్చరర్ గా అందించిన సేవలు, ఎన్ సి సి సేవలు మరిచిపోలేనివని పేర్కొన్నారు. ఆమె రచన వ్యాసంగం ఇంకా కొనసాగించాలని ఆకాంక్షించారు.

డా సత్యవాణి మాట్లాడుతూ తనకు రచన వ్యాసంగాన్ని సమాచారమ్ సుబ్రహ్మణ్యం ప్రోత్సహిస్తే, విశ్వనాథ గోపాలకృష్ణ శాస్త్రి, స్వర్గీయ మధుర కృష్ణమూర్తి శాస్త్రి పుస్తకాలు వేయించడంలో ప్రోత్సహించారని, తన తల్లిదండ్రుల అనుగ్రహంతో ఈ పాతికేళ్లలో 40పుస్తకాలను ముద్రించే భాగ్యం కల్గిందని వివరించారు. అందరికి కృతజ్ఞతలు తెలిపారు. విశ్రాంత అధ్యాపకురాలు డా. కాసా జయప్రద సభా సంచలకత్వం వహించారు. చిరంజీవి బి సూర్య ధాత్రి శ్రీహిత ప్రార్ధన చేసింది. ఈ సందర్భంగా పుస్తక ప్రచురణ కర్త నేమాల శ్రీనివాసరావు, పద్మావతి దంపతులను విశ్వేశ్వర రెడ్డి, ఉమామహేశ్వరి దంపతులు ఘనంగా సత్కరించారు. అతిథులను, అలాగే గంధం రాజరాజేశ్వరిని డా సత్యవాణి సత్కరించారు. డా సత్యవాణిని విశ్వేశ్వర రెడ్డి దంపతులు, రాజ్యలక్ష్మి మహిళా కళాశాల విశ్రాంత అధ్యాపకులు సత్కరించారు. కార్టూనిస్టు శేఖర్ దంపతులు, డా ప్రేమలత, డా టివి లలితా, డా డి లలితాదేవి, డా కళ్యాణి భగవతి, డా వసుంధర, డా భార్గవి, తదితరులు పాల్గొన్నారు.

# గౌతమీ సూపర్ బజార్ స్థలంలో అక్రమ నిర్మాణం తక్షణం ఆపాలి

- నాపై చేసిన అవినీతి ఆరోపణలు నిరూపించి, చిత్తశుద్ధి చాటుకోవాలి
- ఎన్నికల సమయంలో నీచమైన ప్రచారం చేసిన ఘనత నీదే
- ఎమ్మెల్యే వాసుకి బహిరంగ సవాల్ విసిరిన మాజీ ఎంపీ భరత్
- వైసిపి శ్రేణులతో కల్సి గౌతమీ సూపర్ బజార్ స్థలం దగ్గర ధర్నా



రాజమహేంద్రవరం, మే 7, మనం న్యూస్ : గత ప్రభుత్వంలో ఎంపీగా ఉన్న నాపై గౌతమీ సూపర్ బజార్ స్థలం గురించి అవినీతి ఆరోపణలు చేసిన ప్రస్తుత ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు ఇప్పుడు వాటిని నిరూపించి వాస్తవాలు ఏమిటో తేల్చాలని మాజీ ఎంపీ, వై.ఎస్.ఆర్.కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి మార్గాని భరత్ రామ్ సవాల్ చేసారు. ఐదు కోట్ల రూపాయలు నాకు ముడుపులు ఇచ్చినట్లుగా అప్పట్లో విమర్శించి, ప్రస్తుతం ఎమ్మెల్యేగా ఉండి కూడా ఎందుకు నిర్మాణం ఆపడం లేదని ఆయన ప్రశ్నించారు. స్థానిక ప్రభుత్వ పశువుల ఆసపత్రి ఎదురుగా గల గౌతమి సూపర్ బజార్ కి సంబంధించిన స్థలంలో నిర్మిస్తున్న భవంతి వద్ద బుధవారం వైకాపా శ్రేణులతో కల్సి భరత్ ఆందోళన నిర్వహించారు. అక్రమ కట్టడం ఆపాలి, అవినీతితో అక్రమంగా నిర్మిస్తున్న భవనాన్ని ఆపాలి, అవినీతి ఎమ్మెల్యే డౌన్ డౌన్ అంటూ నినదించారు. చేసేవన్నీ స్కామ్ లు.. గౌతమీ సూపర్ బజార్ భూమిపై చేసిన ఆరోణలు నిరూపిస్తారా .. ఎమ్మెల్యే రాజీనామా చేస్తారా, చెప్పేవన్నీ శ్రీరంగ నీతులు, నిజాల నిగ్గు తేల్చుకుందాం వస్తారా బహిరంగ చర్చకు అనే నినాదాలతో ప్ల కార్డులు ప్రదర్శించారు. ఈ సందర్భంగా భరత్ మాట్లాడుతూ గౌతమీ సూపర్ బజార్ స్థలాన్ని ఎవరైతే పాడుకున్నారో వాళ్ళు నాకు ముడుపులు ఇచ్చారని ఆరోపణ చేసిన నీవు సదరు కాంట్రాక్టర్ ని ఎదురుగ పెట్టి నిజం నిగ్గు తేల్చాలని సవాల్ చేసారు. సుమారు 300గజాల ఈ స్థలం ఖరీదు ఎంత, నాకు ఐదు కోట్ల రూపాయలు లంచం ఎక్కడ, ఎప్పుడు ఎందుకు ఇచ్చారో నిరూపించాల్సిన బాధ్యత ఆరోపణ చేసిన శాసన సభ్యునికి లేదా అని ఆయన నిలదీసారు. ఒకవేళ కోర్టులో అంశం ఉంటె, అన్యాయంగా అక్రమంగా లీజుకి తీసుకున్నారని చెప్పినపుడు రద్దు చేయించాలి కదా అని భరత్ ప్రశ్నించారు. నా మామ అచ్చెన్నాయుడికి చెప్పానని, దీన్ని ఆపేస్తానని చెప్పావని, అలాగే నా బామ్మర్దికి చెప్పేసాను, ఇలా రకరకాలుగా చెప్పుకొచ్చి, అక్రమంగా మూడు ఫ్లోర్లు బిల్డింగ్ కడుతుంటే, ఆపకుండా ఏం చేస్తున్నావని భరత్ సూటిగా ప్రశ్నించారు. ఇంత ఖరీదైన ప్రభుత్వ ఆస్తిని స్వాహా చేసే కార్యక్రమం చేపడితే ఎమ్మెల్యే గా ఉన్న నువ్వు నిద్రపోతున్నావా అని ఆయన నిలదీసారు. అదే నీ సొంత స్థలంలో అక్రమంగా నిర్మాణం చేస్తుంటే, నిమ్మకు నీరెత్తినట్లు ఉంటావా అని ప్రశ్నించారు. ప్రజాప్రతినిధిగా ప్రజలకు సంబంధించిన ఆస్తిని పరిరక్షించాల్సిన బాధ్యత లేదా అన్నారు. నాలుగు పక్కల కలిపి పది అడుగులు స్థలం వదిలితే మూడు ఫ్లోరులు కడుతున్నారా లేదా, ఒకవేళ అలా కట్టకపోతే అనధికార కట్టడం అవుతుందా లేదా చెప్పాలని ప్రశ్నిస్తున్నామని భరత్ అన్నారు. ఒకపక్క నగర నడిబొడ్డులో విలువైన స్థలం అన్యాక్రాంతం అయిందని ఇదే ఎమ్మెల్యే చెబుతూ , నిలుపుదల చేయకుండా నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడాన్ని ఏమనాల న్నారు. ఎమ్మెల్యేగా ఆపడం చేతకాకపోతే హైకోర్టులో మేము ఇంప్లిడ్ అవుతామని భరత్ ప్రకటించారు. నీకు అంకితం భావం ఉంటె , హైకోర్టులో జిపి ద్వారా ఆపాలని, లేకుంటే తాము ఆపుతామని ఆయన హెచ్చరించారు.

అలాగే నేను ఎంపీగా ఉన్న నాపై అప్పటి తెలుగుదేశం పార్టీ నాయకులు ఆదిరెడ్డి శ్రీనివాస్ పలు ఆరోపణలు చేశారని, ముఖ్యంగా ప్రతి పనిలోనూ 25 శాతం కమిషన్ పుచ్చుకున్నట్లు ఆరోపణ చేస్తూ కరపత్రాలు వేసి, ఊరంతా జల్లారని భరత్ గుర్తుచేసారు. మరి ఇప్పుడు ఎమ్మెల్యేగా ఉన్నందున వాటిని నిరూపించాలని ఆయన సవాల్ విసిరారు. ఎవరు కమిషన్ ఇచ్చారో నిరూపించాల్సిన బాధ్యత లేదా అన్నారు. నిరూపించకపోతే నీవు ఎమ్మెల్యేగా ఎన్నికవడానికి , నన్ను ఓడించడానికి ఓ నీచమైన ఘటనగా మిగిలిపోతుందని భరత్ వ్యాఖ్యానించారు.

ఇక అయితే గతంలో మంత్రి ఆదిమూలపు సురేష్ రూ 22కోట్ల అంచనాతో శంకుస్థాపన చేసారని, అప్పటి సీఎం జగన్మోహన్ రెడ్డి 125కోట్లు స్పెషల్ గ్రాంటు ఇచ్చారని అందులో భాగంగా 22కోట్లు మున్సిపల్ ఎక్కౌంట్ లోకి వచ్చాయని భరత్ వివరించారు. ఇప్పుడు గోదావరి గట్టు దగ్గర శంకుస్థాపన అంటూ హడావిడి చేస్తున్నారని ఆయన ఎద్దేవా చేసారు. ఆ 22కోట్లతో చేయకుండా కుదించి 8కోట్లతో చెయాయడం ఏమిటని ఆయన నిలదీశారు.

# ప్రస్తుత రబీలో 2. 70 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ లక్ష్యం



- జెసి దాత్రి రెడ్డి

-ఇప్పటివరకు 501 కోట్ల రూపాయల విలువైన 2. 17 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించాం

-390 కోట్ల రూపాయలు రైతుల ఖాతాలో జమ చేసాం

-55 లక్షల గోనెసంచుల,1920 వాహనాలు వినియోగిస్తున్నాం

-గోనెసంచుల, హమాలీలు, రవాణా సమస్యలు లేకుండా చర్యలు తీసుకున్నాం

- జేసీ పి ధాత్రిరెడ్డి

**ఏలూరు మే 7 మనం బ్యూరో :** ప్రస్తుత రబీలో రైతుల నుండి ఇప్పటివరకు 501 కోట్ల రూపాయల విలువచేసే 2. 17 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించామని జిల్లా జాయింట్ కలెక్టర్ పి . ధాత్రిరెడ్డి చెప్పారు. జిల్లాలో ధాన్యం సేకరణపై జిల్లా యంత్రాంగం తీసుకుంటున్న చర్యలను బుధవారం తన ఛాంబర్లో పాత్రికేయుల సమావేశంలో జేసీ ధాత్రిరెడ్డి వివరించారు. ఈ సందర్భంగా జేసీ ధాత్రిరెడ్డి మాట్లాడుతూ జిల్లాలో ప్రస్తుత వ్యవసాయ సీజన్లో తగినంత సాగునీరు అందుబాటులో ఉండడం, వాతావరణం అనుకూలించడంతో ధాన్యం దిగుబడి అధికంగా వచ్చిందన్నారు. గత 10 సంవత్సరాలలో ఎన్నడూ లేనంత ఎక్కువగా ప్రస్తుత రబీలో 2.70 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ లక్ష్యాన్ని నిర్ణయించామన్నారు. ప్రస్తుత రబీలో ఇంతవరకు 501 కోట్ల రూపాయల విలువైన 2. 17 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ చేసి, 390 కోట్ల రూపాయలను రైతుల ఖాతాలో జమ చేయడం జరిగిందని, ధాన్యం సేకరణ చేసిన 48 గంటలలోనే రైతుల ఖాతాలకు సొమ్ము జమ చేశామని, అధిక శాతం మంది రైతులకు 24 గంటలలోగా సొమ్మును జమ చేయడం జరిగిందన్నారు. జిల్లాలో ఈ-క్రాప్ లో నమోదైన 78 వేల ఎకరాలలో 3. 53 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి వస్తుందని అంచనా వేశామన్నారు. గత రబీలో 2. 06 లక్షల మెట్రిక్ టన్నుల లక్ష్యం కాగా, 2023 రబీలో 2. 16 లక్షల మెట్రిక్ టన్నులు లక్ష్యంగా ఉందన్నారు. అధిక దిగుబడి నిచ్చే రెండు వరి పంట రకాలు పి ఆర్ 126, ఎంటియు 1121 రకాలు 70 వేల ఎకరాలలో రైతులు వేశారన్నారు. జిల్లాలో 180 రైతు సేవా కేంద్రాల ద్వారా ధాన్యం సేకరణ చేస్తున్నామన్నారు. ధాన్యం సేకరణలో ప్రధానమైన గోనెసంచుల, హమాలీలు, రవాణా సమస్యలపై ప్రధానంగా దృష్టి కేంద్రీకరించామన్నారు. ధాన్యం సేకరణ కేంద్రంలోను, మిల్లర్ల వద్ద తేమ శాతం కొలిచేందుకు ఒకేరకమైన యంత్రాలను వినియోగించిన కారణంగా తేమ శాతంలో వ్యత్యాసం సమస్య పూర్తిగా తొలగిపోయిందన్నారు. ధాన్యం సేకరణ లక్ష్యానికి అనుగుణంగా జిల్లాలో 58 లక్షల గోనెసంచులను రైతులకు అందుబాటులో ఉంచామన్నారు. రైతులకు నాణ్యమైన గోనెసంచులను అందించేందుకు గోనెసంచులను 3 దశలలో పరిశీలించామన్నారు. ముందుగా మిల్లర్లు పరిశీలించిన తరువాత మండల స్థాయిలో కస్టోడియన్ అధికారులు మిల్లర్ల దగ్గర పరిశీలిస్తారని, అనంతరం రైతు సేవా కేంద్ర వద్దకు గోనెసంచుల వచ్చినతరువాత వాటిని సంబంధిత రైతుల సమక్షంలో పరిశీలించి గోనెసంచుల నాణ్యతను సదరు రైతులు ధృవీకరిస్తారన్నారు. హమాలీల సమస్య కూడా లేదన్నారు. అదేవిధంగా జిల్లాలో ధాన్యం సేకరణ లక్ష్యానికి అనుగుణంగా 1920 వాహనాలను ధాన్యం రవాణాకు సిద్ధం చేశామన్నారు.

అవసరమైతే మరిన్ని గోనెసంచుల, వాహనాలను అందుబాటులోకి తీసుకువచ్చేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. జిల్లాలో ఇటీవల కురిసిన వర్షాలకు ఎక్కడా ధాన్యం దెబ్బతినలేదని, రైతుల నుండి ఎటువంటి ఫిర్యాదులు నమోదు కాలేదన్నారు. 50 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కస్టమ్ మిల్లింగ్ రైస్ లక్ష్యంగా ఎఫ్సీఐ కి నిర్ణయించామన్నారు.

తాను పండించిన ధాన్యాన్ని విక్రయించడంలో జిల్లాలోని ఏ ఒక్క రైతు ఎటువంటి సమస్యలు ఎదుర్కోకుండా జిల్లా యంత్రాంగం పటిష్టమైన చర్యలు తీసుకున్నదన్నారు. ధాన్యం అమ్మకంలో రైతుల సమస్యలను తెలుసుకునేందుకు జిల్లాలో కంట్రోల్ రూమ్ ఏర్పాటుచేయడం జరిగిందని, కంట్రోల్ రూమ్ కు వచ్చే సమస్యలను పౌర సరఫరాలు, రెవిన్యూ, వ్యవసాయం, సహకార శాఖల అధికారులు సమన్వయంతో పరిష్కరిస్తున్నారని జేసీ ధాత్రిరెడ్డి తెలియజేసారు. జిల్లా పౌర సరఫరాల సంస్థ మేనేజర్ శివ రామ్మూర్తి, డీఎస్ఓ ప్రతాపరెడ్డి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ దేవకీ, ప్రభృతులు పాల్గొన్నారు.

# విప్లవ వీరుడు అల్లూరి 102 వ వర్ధంతి వేడుకలు



**పాలకొల్లు, మే 7,మనం ప్రతినిధి:** పాలకొల్లు పట్టణ పరిధిలో గల జి వి ఎస్ వి ఆర్ యం మున్సిపల్ ప్రాథమిక పాఠశాల నందు విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాయపూడి భవానీప్రసాద్ మాట్లాడుతూ భారత స్వతంత్రం కోసం పోరాడిన అనేకమంది వీరుల్లో ఆంధ్ర దేశానికి చెందిన అల్లూరిది ఒక ప్రత్యేక స్థానమమని. ఈయన బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా సవర జాతీయలతో ఒక సైన్యం ఏర్పాటు చేసుకుని భారత స్వతంత్ర సంగ్రామంలో పాల్గొన్నారు. సీతారామరాజు బ్రిటిష్ వారి వ్యతిరేకంగా రంప తిరుగుబాటు నడిపాడు. ఇతను ఆచూకీ కోసం గిరిజనులను బ్రిటిష్ వారు నానా హింసలు పెట్టటం చూసి స్వయంగా లొంగిపోయిన ఏకైక స్వాతంత్ర సమరయోధుడు అనీ. తాను మరణించిన ఇంకా అనేకమంది సీతారాములు జన్మించి బ్రిటిష్ ప్రభుత్వాన్ని పడగొడతారని తన చివరి మాటగా హెచ్చరిస్తూ ఆయన మరణించాడు. భారత స్వతంత్ర పోరాటంలో చిరంజీవిగా నిలిచాడని విద్యార్థులు వివరించారు. అనంతరం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి. భారత్ మాతాకీ జై అనే నినాదాలతో విద్యార్థులకు స్ఫూర్తి కలిగించాం. ఈ కార్యక్రమంలో పి ఎం సి చైర్మన్ కరణం పాప రావు పాల్గొన్నారు.

## అమరుల త్యాగాలు మరవకూడదు



**వేలేరుపాడు. మే 7, మనం న్యూస్ :** మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు చేసిన త్యాగాలను ఎన్నడు మరోకూడదని సిపిఐ ఎంఎల్ ప్రజాపంథ జిల్లా నాయకుడు సిరికొండ రామారావు అన్నారు. వేలేరుపాడులోని సీతారామరాజు విగ్రహం వద్ద బుధవారం పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన మాట్లాడుతూ తెల్లదొరలను భారతదేశం నుండి తరిమికొట్టిన యోధుల్లో సీతారామరాజు తన వంతు పాత్ర పోషించారని. ఆయన మరణించి ఇప్పటికీ 101 సంవత్సరం అయిందని గుర్తు చేశారు. కార్యక్రమంలో నాయకులు గడ్డల ముత్యాలరావు, కట్టం ముత్యాలరావు, వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

## మృతి చెందిన సన్నిహితుని కుటుంబానికి ప్రతి నెల మిత్రుల ఆర్థిక సహాయం



**జగ్గయ్యపేట మే 7 మనం న్యూస్ :** తమతో పాటు కలిసి చదివిన సహాధ్యాయని సోదరుడు మృతి చెందడంతో ఆ కుటుంబం ఇబ్బందుల్లో ఉండటం గమనించి కాటగాని స్వామి గౌడ్ సన్నిహితులు ప్రతినెల ఆ కుటుంబానికి నాలుగువేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందిస్తున్నారు. పట్టణంలోని బాలుర హైస్కూల్లో 2002-2003 సంవత్సరంలో పదవ తరగతి కలసి చదువుకున్న మిత్రులు తమతో పాటు కలిసి చదువుకున్న పట్టణంలోని 23వ వార్డుకు చెందిన రేష్మ సోదరుడు మృతి చెందడంతో ఆ కుటుంబం ఆర్థిక ఇబ్బందుల్లో ఉండటం గమనించిన తెలుగుదేశం యువ నేత పలు సేవా కార్యక్రమాలు నిర్వహించే యువనేత కాట గాని స్వామి గౌడ్ మిత్రులు మృతిని కుటుంబానికి పెన్షన్ మంజూరు అయ్యేవరకు ప్రతి నెల నాలుగువేల రూపాయలు ఇవ్వాలని నిర్ణయించుకున్నారు. రెండు నెలల క్రితం తమతో పాటు కలిసి చదువుకున్న రేష్మ సోదరుడు మృతి చెందడంతో అప్పటినుంచి ప్రతి నెల 4 వేల రూపాయలను ఆ కుటుంబానికి తమ వంతు చేయూతగా అందిస్తున్నారు. ఈ సందర్భంగా కాట గాని స్వామి గౌడ్ మాట్లాడుతూ తమతో చదివిన సహధ్యాయుని సోదరుడు మృతి చెందటం ఆ కుటుంబం ఆర్థిక ఇబ్బందుల్లో ఉండటం గమనించి ఆ కుటుంబానికి ప్రభుత్వం నుంచి పెన్షన్ మంజూరు కావడానికి కొంత సమయం ఉండటంతో పెన్షన్ మంజూరు అయ్యే వరకు ఆ కుటుంబానికి తమ వంతు సహాయం అందించేందుకు మిత్రులు ముందుకు వచ్చారని ఆ కుటుంబానికి పెన్షన్ మంజూరు అయ్యే వరకు తమ వంతు సహాయం ఆ కుటుంబానికి అందిస్తామని స్వామి గౌడ్ తెలిపారు.

## వైసిపి నేతలు నాటకాలు ప్రజలు గమనిస్తున్నారు

రైతులను ఏనాడు పట్టించుకోని వైసీపీ నేతలు.

ప్రతిపక్షంలోకి రాగానే రైతుల పట్ల మొసలి కన్నీరు కారుస్తున్నారు.

ఎమ్మెల్యే బండారు సత్యానందరావు



**కొత్తపేట మే 7 మనం న్యూస్ :** ఎన్డీఏ కూటమి ప్రభుత్వంలో రైతులకు అన్యాయం జరుగుతుందని వైసీపీ నేతలు కలెక్టరేట్ ఎదుట చేస్తున్న రిలే దీక్షలు బూటకపు దీక్షలు. రైతుల ప్రయోజనాలు కాపాడుట కోసం, ఒకపక్క ప్రభుత్వం కృషి చేస్తుంటే వైసీపీ నేతలు నాటకాలు మొదలు పెట్టారు. కోనసీమ జిల్లాలో మరొక లక్ష మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయడానికి ప్రభుత్వం ముందుకు వచ్చింది. డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో రైతులను ఆదుకునేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది, ఇందులో భాగంగా మరొక లక్ష మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని ప్రభుత్వం సేకరించనుంది. రైతుల నుండి ధాన్యం సేకరణ పరిమితిని కొద్ది రోజులు క్రితమే ప్రభుత్వం పెంచింది. ఇంకా పరిమితి పెంచి ధాన్యం కొనుగోలు చేయాలని ఇటీవలే వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ను, పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ను కోరడం జరిగింది. రైతులను ఆదుకోవడంలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ముందుంటుందని నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కంఠంశెట్టి శ్రీనివాస్, పల్లి యేసు, బీర ఇస్సాక్ తదితరులు పాల్గొన్నారు.

## ఉగ్ర శిబిరాలు ధ్వంసం మన సైనిక సత్తాకు నిదర్శనం

-ఎమ్మెల్యే సత్యానందరావు

జాతీయ జెండాలతో వీదుల్లో ర్యాలీ నిర్వహణ.





**ఆత్రేయపురం మే 7 మనం న్యూస్.** ఉగ్ర శిబిరాల ధ్వంసం మన సైనిక సత్తాకు నిదర్శనమని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు ధీమా వ్యక్తంచేశారు. భారత సైన్యం పాకిస్థాన్ కు సరైన గుణపాఠం చెప్పిందని ఆత్రేయపురం మండలం వద్దిపర్రు గ్రామంలో జాతీయ జెండాలతో ఎమ్మెల్యే గ్రామంలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పహల్గాం మారణకాండకు భారత్ పాకిస్థాన్లోని ఉగ్రవాద శిబిరాలపై దాడులు జరిపి విజయవంతంగా వాటిని ధ్వంసం చేసిన తీరు భారతీయులకు గౌరవాన్ని తెచ్చిపెట్టిందన్నారు. ఈ ఆపత్కాల సమయంలో భారతీయులందరూ ప్రభుత్వానికి అండగా నిలబడి సైనికులకు మనోధైర్యాన్ని కల్పిద్దామని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేసిన సూచనలను ప్రతి ఒక్కరూ పాటించాలి, ప్రభుత్వ ఆదేశాలను తూచా తప్పకుండా పాటించాలని ఎమ్మెల్యే సత్యానందరావు పిలుపునిచ్చారు.

## జగ్గంపేటలో వాసవి మాత జయంతి వేడుకలకు హాజరైన తుమ్మలపల్లి రమేష్.



**జగ్గంపేట మే 7 మనం న్యూస్ :** కాకినాడ జిల్లా, జగ్గంపేట లోని వాసవి కన్యాకాపరమేశ్వరి ఆలయం లో జగ్గంపేట ఆర్యవైశ్య సేవా సంఘం, వాసవి క్లబ్, వాసవి వనిత క్లబ్, కొత్త కొండబాబు,వాసవి బీటెక్ ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీవాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి జయంతి వేడుకలకు జగ్గంపేట జనసేన ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా రమేష్ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారిని దర్శించి తీర్ధ ప్రసాదాలు స్వీకరించారు. సందర్భంగా నిర్వహించిన లక్కీ డ్రా విజేతలకు తుమ్మలపల్లి రమేష్ చేతుల మీదుగా బహుమతులు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమం లో రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ కొత్త కొండబాబు,కొత్త శ్రీరామకృష్ణ, మాదారపు వీరబాబు, కురుమల్ల నాగేశ్వరావు, గుంటముక్కల చిన్న, రేవూరి శ్రీను, కోరమూరు బుజ్జి,దారా శ్రీనివాస్, చిత్రపు బాబు, బొండాడ జగన్, వి నాగసత్య, బి వీరసత్య, పొట్టి రాజేష్, రామానుజ, కాకి ఆనంద్, బోండా అయ్యప్ప, బొండాడ రాజేష్ ఇతరులు పాల్గొన్నారు

## వాసవి కన్యకా పరమేశ్వరి జయంతి సందర్భంగాఅమ్మవారి ఆలయంలో ఎమ్మెల్యే రాజగోపాల్ ప్రత్యేక పూజలు



**జగ్గయ్యపేట మే 7 మనం న్యూస్ :** వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి జయంతి సందర్భంగా పట్టణంలోని వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆలయంలో ఎమ్మెల్యే రాజగోపాల్ ప్రత్యేక పూజలను నిర్వహించారు. పట్టణంలోని అద్దాల బజారులో వేంచేసి ఉన్న వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆలయంలో అమ్మవారి జయంతి సందర్భంగా ఉదయం అమ్మవారికి వివిధ రకాల పళ్ళ రసాలు ,పంచామృతాలతో అభిషేకాన్ని అనంతరం ప్రత్యేక అలంకారాలు ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ పాల్గొని అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ శ్రీరాం సుబ్బారావు, ఆర్యవైశ్య ప్రముఖులు ప్రముఖ వ్యాపారులు చింతా శేషానందం ,బండారు రవి, కర్ల పాటికొండ ,సూరే రాము ,మద్దుల ఉమా తదితర ప్రముఖులు పాల్గొన్నారు.

మనం

గురువారం 08 - 05 - 2025

# పెండ్లి కుమారునిగా దర్శనమిచ్చిన వేదాద్రి నారసింహుడు

వైభవంగా వేదాద్రి నరసింహునివార్షిక బ్రహ్మోత్సవాలు ప్రారంభం





**జగ్గయ్యపేట మే 7 మనం న్యూస్ :** జగ్గయ్యపేట మండలంలోని ప్రఖ్యాత పుణ్యక్షేత్రం వేదాద్రి శ్రీ యోగానంద లక్ష్మీ నరసింహ స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా బుధవారం స్వామివారిని పెండ్లి కుమారునిగా అలంకరించారు. యన్.టి.ఆర్. జిల్లా, జగ్గయ్యపేట మండలం, వేదాద్రి గ్రామములో పావన కృష్ణానది తీరమున గలప్రసిద్ధ పుణ్య క్షేత్రము స్వయంభూ శ్రీ పంచనారసింహ క్షేత్రమై వేంచేసియున్న శ్రీ యోగానంద లక్ష్మీనరసింహ స్వామి వారి దేవస్థానము నందు స్వస్తిశ్రీ విశ్వావసు సంవత్సర వైశాఖ శుద్ధ దశమి బుధవారము అనగా ది.07-05-2025 నుండి వైశాఖ బహుళ విదియ అనగా ది.14-05-2025 బుధవారం వరకు వైభవముగా జరుపుచున్న శ్రీ స్వామి వారి బ్రహ్మోత్సవములలో భాగంగా వైశాఖ శుద్ధ దశమి బుధవారము మొదటి రోజు శ్రీ స్వామి వారిని పెండ్లి కుమారుని ఈ సందర్భంగాఆలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు ఆలయ అర్చకులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయకార్యనిర్వహణాధికారి కానూరి సురేష్ బాబు వంశపారంపర్య ధర్మకర్త డాక్టర్ వెలగపూడి ఇందిరా దత్తు తరపున పాటిబండ్ల రాంప్రసాద్ దంపతులు మరియు భక్తులు పాల్గొన్నారు.

# జాతీయ రహదారిపై వాహన తనిఖీలు చేపట్టిన జగ్గయ్యపేట పోలీసులు




**జగ్గయ్యపేట మే 7 మనం న్యూస్ :**జాతీయ రహదారిపై చిల్లకల్లు టోల్ ప్లాజా వద్ద వాహన తనిఖీలను జగ్గయ్యపేట పోలీసులు చేపట్టారు. జగ్గయ్యపేటపట్టణ ఎస్సై జి రాజు ఆధ్వర్యంలో చిల్లకల్లు పోలీస్ సిబ్బంది టోల్ ప్లాజా వద్ద జాతీయ రహదారిపై హైదరాబాద్ నుంచి మరియు విజయవాడ నుంచి వస్తున్నా వాహనాలను ఆపి క్షుణ్ణంగాతనిఖీ లు చేశారు. భద్రతా చర్యలలో భాగంగా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఈ తనిఖీలు చేపట్టినట్టు జగ్గయ్యపేట ఎస్సై జి రాజు తెలిపారు.

# ఘనంగా శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి జయంతి వేడుక



**పాలకొల్లు, మే 7,మనం ప్రతినిధి** :పాలకొల్లు డైలీ మార్కెట్ యందు ఉన్న సాయిబాబా ఆలయంలో వేంచేసియున్న శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి జయంతి వేడుక బుధవారం ఘనంగా జరిగింది.సందర్భంగా వాసవి క్లబ్ అధ్యక్షులు అయిన పాదర్తి వెంకట శివ నాగేశ్వరరావు దంపతులు అమ్మవారికి అభిషేకం మరియు కుంకుమ అర్చన, పూజా కార్యక్రమాలు చేయడం జరిగింది. పూజా కార్యక్రమం అనంతరం భక్తులకు తీర్థ ప్రసాద వితరణజరిగింది . ఈ కార్యక్రమం లో శ్రీఖాకొల్లు కామేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టర్ ను కలిసిన తాట్కూర్ గొమ్ము కాలనీ నిర్వాసితులు



**వేలేరుపాడు. మే 7, మనం న్యూస్ :** తమ గ్రామాన్ని 41.15 కాంటూర్ పరిధిలో కలిపి ముందుగా పునరావాసం కల్పించాలని కోరుతూ తాట్కూర్ గొమ్ము కాలనీ నిర్వాసితులు ఈరోజు కలెక్టర్ ను కలిశారు. గోదావరి వరదల వలన తమ పడుతున్న ఇబ్బందులను వారికి తెలియజేశారు. తమ గ్రామంలో 73 కుటుంబాలు ఉన్నాయని వారి పరిస్థితి అర్థం చేసుకోని న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ విషయంపై స్పందించిన కలెక్టర్ న్యాయం చేస్తామని తెలిపారున్నారు. గ్రామసభలకు సహకరించటం వలన ఈ సమస్యలకు పరిష్కారం లభిస్తుందన్నారు. స్పందన , అర్జా బిక్షంరావు , వలపర్ల చిట్టిబాబు, అనసూయ, కేడాసి విష్ణు, మానుపల్లి జయమ్మ, నంబూరి కనక, నిర్మల, సీత తదితరులు కలెక్టర్ ను కలిశారు.

## ఆగిరిపల్లి ఎస్ ఐ శుభ శేఖర్ ఆధ్వర్యంలో మాక్ డ్రిల్



**ఆగిరిపల్లి మే 7 మనం న్యూస్:** ఆగిరిపల్లి కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న మాక్ డ్రిల్ ఆగిరిపల్లి ఎస్ఐ శుభ శేఖర్ ఆధ్వర్యంలో ఆగిరిపల్లి సెంటర్లో నిర్వహించడం జరిగింది. ఈ మార్క్ డ్రిల్ లో యుద్ధం వల్ల వచ్చే సమస్యలను ఎలా ఎదుర్కోవాలి అన్నది ఆగిరిపల్లి ప్రజలకు అవగాహన కలిగించడం జరిగింది. పాకిస్తాన్ తో యుద్ధం జరిగే అవకాశం ఉన్నందున యుద్ధం వల్ల వచ్చే సమస్యలను ఎలా అధిక మించాలి మరియు ఒకరికి ఒకరు ఎలా సహాయ సహకారాలు అందించుకునే అనే విషయం మీద ఆగిరిపల్లి ఎస్ ఐ శుభ శేకర్ , వారి బృందం కలిసి ఆగిరిపల్లి ప్రజలకు కులం కుశంగా వివరించారు. ఈ కార్యక్రమంలో ఆగిరిపల్లి ఎస్ ఐ శుభ శేఖర్ మరియు వారి బృందం పాల్గొన్నారు.

## కాలిఫోర్నియా బాదం పోషకాల చక్కదనంతో అమ్మ ఆరోగ్యాన్ని వేడుక జరుపుకోండి




**గాంధీనగర్ మే 7 మనం న్యూస్:** ఈ మాతృ దినోత్సవ వేళ, అమ్మను జాగ్రత్తగా చూసుకోవడం ద్వారా వేడుక జరుపుకుందాం. ఇందుకు ఒక ఆలోచనాత్మక మార్గం కాలిఫోర్నియా బాదంను ఆమె దినచర్యలో భాగం చేయడం. గింజల రాజుగా పిలువబడే కాలిఫోర్నియా బాదం, ప్రోటీన్, జింక్, మెగ్నీషియం, విటమిన్ ఇ వంటి 15 ముఖ్యమైన పోషకాలకు సహజ వనరు. ఆమె దినచర్యలో కొన్ని బాదం పప్పులను జోడించడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంతో పాటుగా, గుండె ఆరోగ్యానికి మద్దతు అందిస్తుంది. మెరిసే చర్మానికి, బరువు నిర్వహణకు, శక్తిని అందించడంలో సహాయపడుతుంది.

## వైభవంగా ప్రారంభమైన వైట్ గోల్డ్ షోరూమ్





**గాంధీనగర్ మే 7 మనం న్యూస్ :** బందరు రోడ్డులోని కళానికేతన్ ఎదురుగా వైట్ గోల్డ్ సంస్థ కార్యాలయం ప్రారంభోత్సవం ఉత్సాహంగా సాగింది. సంస్థ సేల్స్ హెడ్ మిథున్ కుమర్ శెట్టి, సేల్స్ మేనేజర్ సల్మా లాంచనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ పాత మరియు వాడకానికి లేని బంగారు ఆభరణాలను కొనుగోలు చేయడంలో వైట్ గోల్డ్ నిపుణత కలిగిన సంస్థ అని తెలిపారు. కేవలం 30 నిమిషాల్లోనే ప్రక్రియ పూర్తి చేసి తక్షణమే నగదును అందిస్తుందన్నారు. 2017 లో బెంగుళూరులో ప్రారంభమైన వైట్ గోల్డ్ సంస్థ అంచెలంచెలుగా విస్తృతం చేస్తున్నామన్నారు. తెలుగు రాష్ట్రాల ప్రజల నుంచి వచ్చిన అభ్యర్థనల మేరకు విజయవాడలో షోరూమ్ ను ప్రారంబించామన్నారు. ఆర్థిక అవసరాల సమయంలో బంగారం విక్రయించదలచిన వారికి గౌరవ ప్రదమైన పద్దతులతో కూడిన తేలికపాటి మార్గాన్ని అందించాలనే లక్ష్యంతో ముందుకు వచ్చామన్నారు. చెల్లింపుల ప్రక్రియలో అత్యున్నత స్థాయి నమ్మకాన్ని నిర్ధారించడానికి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగిస్తున్నామన్నారు. ప్రారంభోత్సవంలో సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.

# సామాజిక సేవే లక్ష్యంగా ముందుకు సాగుతున్న వర్మ గ్రూప్








**ఉండి మే 7 మనం న్యూస్ :** వర్మ గ్రూప్ (రాయల్ ఎంఫిల్డ్ ) సంస్థ అధినేత వాడపల్లి మధువర్మ జన్మదిన సందర్భంగా రాధాకృష్ణ ఆటొమోటివ్స్ షోరూం వద్ద చలివేంద్రం మరియు హెల్మెట్ అవగాహనా ర్యాలీ బుధవారం ఏర్పాటు చేసారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా జిల్లా డి ఎస్ పి ఆర్ జి జయసూర్య పాల్గొన్నారు ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ వర్మ గ్రూప్ ఆధ్వర్యంలో ఎండకాలం పురష్కరించుకొని చలివేంద్ర కార్యక్రమం ఏర్పాటు చేసిన వర్మ గ్రూప్ వారికీ జిల్లా పోలీస్ శాఖ తరుపున కృతజ్ఞత తెలుపుతూ చలివేంద్రం ఏర్పాటు అభినందనీయమని ప్రతి సవంత్సరం ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తూ బాటసారులు దాహార్తిని తీరుస్తూ ప్రతి సవంత్సరం ఈ రకంగా ఏర్పాటు చేస్తూ పోలీస్ వారికీ కూడా ప్రతి ఏటా ఆయుర్వేదిక్ మజ్జిగను ఏర్పాటు చేస్తున్నందుకు ధన్యవాదాలు తెలియజేస్తూ బాటసారులు దాహార్తిని తీర్చేందుకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని సామాజిక సేవే లక్ష్యంగా ముందుకు సాగుతున్న వర్మ గ్రూప్ ఎమ్ డి వాడపల్లి మధు వర్మని అభినందించారు హెల్మెట్ ధరించడం పై అవగాహనా కార్యక్రమాన్ని ప్రారంభించి ఈ సందర్భగా హెల్మెట్ ధరించడం ద్వారా ప్రాణాపాయం తప్పుతుందని ద్విచక్ర వాహన దారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని తెలియచేసారు ఈ సంధర్భంగా మధు వర్మ మాట్లాడుతూ వేసవిలో ప్రయాణికులు, ప్రజల దాహం తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు చేశామని చెప్పారు హెల్మెట్ ధరించడం పై అవగాహనా కార్యక్రమాన్ని ప్రారంభించి అనంతరం జయ సూర్య అద్వర్యంలో పట్టాన ప్రధాన రహదారులలో ర్యాలీ గా రాధాకృష్ణ ఆటోమోటివ్స్ (వర్మ గ్రూప్ ) షోరూం నుంచి అంబేత్కర్ సెంటర్ అడ్డవంతెన మీదుగా పెద్దమిరం బైపాస్ నుంచి షోరూమ్ వద్దకు ర్యాలీగా చేరుకున్నారు ఈ కార్యక్రంలో డి ఎస్ పి ఆర్ జి జయ సూర్య , వన్ టౌన్ సి ఐ నాగరాజు , రురల్ సి ఐ బి శ్రీనివాసరావు , ట్రాఫిక్ సి ఐ శ్రీనివాసరావు ,ట్రాఫిక్ ఎస్ ఐ రామకృష్ణ , టూ టౌన్ ఎస్ ఐ రెహ్మాన్ , రురల్ ఎస్ ఐ వీర రాజు ,వర్మ గ్రూప్ ఎమ్ డి మధువర్మ , సతీష్ వర్మ మరియు వర్మ గ్రూప్ సిబ్బంది పాల్గొన్నారు.

# సంఘ విద్రోహ చర్యలను నిర్వీర్యం చేయాలి






- శాంతి భద్రతలు పరిరక్షణ పౌరులకు భద్రత భావాలని కల్పించే చర్యలు..
- కేంద్ర రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు

**కైకలూరు, మే 6 మనం, బ్యూరో్ :** సంఘ విద్రోహ చర్యలను నిర్వీర్యం చేయుట, సమాజంలో శాంతి భద్రతలు పరిరక్షణ, పౌరులకు భద్రతా భావాన్ని కల్పించే చర్యల్లో భాగంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు మేరకు జిల్లా ఎస్పీ కె ప్రతాప్ శివ కిషోర్, డిఎస్పీ డి శ్రావణ్ కుమార్ యొక్క ఆదేశాలపై కైకలూరు టౌన్ , మరియు రూరల్ మండలాలు కలిదిండి, మండపల్లి, ముదినేపల్లి పలు ప్రదేశాలలో అగ్ని పేలుడు, ప్రమాదకరమైన పరిస్థితులు ఏర్పడినప్పుడు, ఎక్స్‌ప్లోజివ్స్ అనుమానాస్పదమైన బ్యాగు ఉంచి ఆ ప్రదేశంలో దాన్ని గుర్తించి చేపట్టాల్సిన భద్రతా చర్యలు, సైరన్లు మోగినప్పుడు తక్షణమే ఏమి చేయాలి రక్షణ కోసం ఎలాంటి చర్యలు చేపట్టాలనే విషయాలపై పోలీసులు, ఫైర్, హెల్త్ సిబ్బంది వెంటనే చేపట్టే చర్యలు సివిల్ మాక్ డ్రిల్ నిర్వహించారు. అలాంటి పరిస్థితుల్లో ప్రజలు భద్రతా పరంగా తీసుకోవలసిన జాగ్రత్తలు, ఆ ప్రదేశానికి ఎవరిని వెళ్లకుండా పౌరులు బాధ్యతగా వ్యవహరించటం గురించి, పోలీసులు చేసే విధివిధానాలు గురించి క్షుణ్ణంగా ప్రజలకు అర్థమయ్యే విధంగా వివరించారు.


నిజంగా ఉపద్రవం సంభవిస్తే ఎలా ఎదుర్కోవాలి? వివిధ శాఖల సన్నద్ధత - సమన్వయలోపాలను తెలుసుకోవడం, ఇలాంటి సమయాలలో ఎలా వ్యవహరించాలో ప్రజలకు తెలియజేసేందుకే ఈ కార్యక్రమం చేపట్టామన్నారు. ఎలాంటి పరిస్థితినైనా సమర్థంగా ఎదుర్కొంటామని, ఏలూరు పోలీస్ యంత్రాంగం అప్రమత్తంగా ఉందని చెప్పారు. ఈ సందర్భంగా పోలీస్ అధికారులు మాట్లాడుతూ సింధూర ఆపరేషన్ నేపథ్యంలో ఎక్స్‌ప్లోజివ్స్ అనుమానాస్పదమైన బ్యాగు, ఉగ్రవాదులు దాడులు చేపడితే ఎలాంటి రక్షణ చర్యలు చేపట్టాలనే దానిపై మాక్ డ్రిల్ నిర్వహించమని, ఏదైనా ప్రదేశంలో సంఘ విద్రోహశక్తులు దాడులు చేస్తే అన్ని శాఖలు సంయుక్తంగా విధులు నిర్వహించి ప్రాణ నష్టం, ఆస్తి నష్టం లేకుండా తీసుకోవలసిన చర్యలు, విపత్కర పరిస్థితులు ఎదురైనప్పుడు ప్రజలు ఏవిధంగా అప్రమత్తంగా వ్యవహరించాలనే విషయాల గురించి పౌరులకు అవగాహన కల్పించమన్నారు. రైల్వే స్టేషన్, బస్సు స్టాండ్ లతో పాటు టంగుటూరు పరిసర ప్రాంతాలలో పెట్రోలియం సంస్థలు, కేంద్ర,రాష్ట్ర ఆస్తులు కూడా ఉన్నందున వాటి భద్రతపై ప్రత్యేక దృష్టి సారించామన్నారు. ప్రజలు ఎలాంటి ఆందోళనకు గురికావద్దన్నారు. ప్రాణ నష్టం జరుగకుండా ప్రజలలో అవగాహన కల్పించేందుకే ఇలాంటి మాక్ డ్రిల్ నిర్వహించామన్నారు. ఈ డెమో డ్రిల్ ద్వారా భవిష్యత్తులో సంభవించే అత్యవసర పరిస్థితులను ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉన్నామని ఏమైనా అనుమానస్పదంగా బ్యాగులు, వ్యక్తులు మరియు ఇతర వస్తువులు కనిపిస్తే వెంటనే స్థానిక పోలీసులకు లేదా డయల్ 112 సమాచారం అందించాలని పోలీస్ అధికారులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కైకలూరు టౌన్ ఇన్‌స్పెక్టర్ కృష్ణ, రూరల్ ఇన్‌స్పెక్టర్ వి రవికుమార్, టౌన్ ఎస్ఐ లు శ్రీనివాస్, వెంకట్ కుమార్, కలిదిండి ఎస్ఐ వెంకటేశ్వరరావు, రూరల్ ఎస్ఐ రాంబాబు, మండవల్లి ఎస్ఐ రామచంద్రరావు ముదినేపల్లి ఎస్ఐ వీరభద్ర రావు మరియు పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

# సూత్రా వేసవి వస్త్రాల ప్రత్యేక ఎగ్జిబిషన్ ప్రారంభం




**గాంధీనగర్ మే 7 మనం న్యూస్:** వేసవి సందర్భంగా ప్రత్యేక వస్త్రాల శ్రేణిని అందుబాటులోకి తీసుకువచ్చేలా సూత్రా ఫ్యాషన్ ఎగ్జిబిషన్ ను ఏర్పాటు చేసినట్టు సూత్ర రీజనల్ కోఆర్డినేటర్ ఉమేష్ మాంధ్య తెలిపారు. విజయవాడ నగరంలోని శ్రీ శేషసాయి కళ్యాణ వేదిక లో బుధవారం సూత్రా ఎగ్జిబిషన్ ను అతిథులుగా హాజరైన వి.ఎన్. మోదదుగు విజయలక్ష్మి, ఏఎన్ కూన జ్యోతి, బి. అనిత, పి. రూప లాబణ్య, వాణి ఉష్కశ్రీ, వి. మాలతి తో కలిసి ప్రారంభించిన ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ ఫ్యాషన్ దుస్తులతో పాటు హాయినిచ్చే వేసవి దుస్తుల ప్రదర్శనను ఏర్పాటు చేసామన్నారు. ఈ ప్రదర్శన అమ్మకాలు మే 7, 8 తేదీలలో రెండు రోజులు మాత్రమే ఉదయం 10 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు ఉంటుందన్నారు. ఇది ఒక అద్భుతమైన ఫ్యాషన్ ప్రపంచం అన్ని రకాల సాంప్రదాయ మరియు ఆధునిక వస్త్రాలు ప్రతి వేడుకకు అవసరమైనవి ఈ ప్రదర్శనలో లభిస్తాయన్నారు. రాజ్ రూపికాస్ , వారసత్వ ఉత్తమ ఫ్యాషన్స్ నిలయం ఖ్వాహిష్, ఆధునిక ఫ్యాషన్స్ కు అద్దం పట్టే శైరీ ఫ్యాషన్ కోర్ట్, సమకాలీన వస్త్ర నందనం సదా ముంబాయి, వేసవిని మైమరపించు ఎత్నిక్ వేర్ %-% టెక్నో డార్జి, మహాలక్ష్మి జ్యూయలర్స్, హెర్సాఖీ జ్యుయల్స్ , ఎస్ జె ఎస్ జ్యుయలర్స్ వంటి సంస్థలు తమ ఉత్పత్తులను ఈ ప్రదర్శనలో మీకు అందుబాటులో ఉంచాయని చెప్పారు. ఈ సూత్రా ప్రదర్శన వేసవిలో సౌకర్యంగా ఉండే స్టైయిల్ మిళితమైన వస్త్రాలతో ఉంటుందన్నారు. విభిన్న తరహా రకాల ఇక్కడ కూడా అలాగే ఉంది ఎన్నో దుస్తులు ఈ ప్రదర్శనలో నిర్వాహకులు అందుబాటులో ఉంచామన్నారు. డిజైనర్స్ పని నైపుణ్యత నిండిన వస్త్రాలు, సూర్యకాంతిని మించిన ఆభరణాల ధగ ధగలు, వేసవిని ఉపశమించు ఉపకరణాలు విస్తృతంగా ఈ ప్రదర్శనలో ఉంచామని చెప్పారు. అన్ని రకాల డిజైనర్ విశిష్ట వస్త్ర సంపద ఒకే చోట సూత్రా ఏర్పాటు చేసిందన్నారు. పండుగలు, వివాహాల వంటి అన్ని వేడుకలకు అవసరమైన అన్ని సంప్రదాయ వస్త్రాలు మరియు ఫ్యాషన్ దుస్తులు ఈ ప్రదర్శనలో ఉన్నాయన్నారు. సూత్రా వస్త్రాలు వేడుకలను మరింత వైభవంగా రూపొందిస్తాయని, దేశంలోని పేరొందిన ఎందరో డిజైనర్స్ మరియు వస్తువుల తయారీదారులు ఈ ప్రదర్శనలో పాల్గొంటున్నారన్నారు.

# కాపులను వివక్ష చూపుతున్నారు



**గాంధీనగర్ మే 7 మనం న్యూస్ :** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే కాపు సామాజిక వర్గాలకు మేలు జరుగుతుందని కొండంత ఆశతో ఉన్నామని అందుకు విరుద్ధంగా ఈ ప్రభుత్వంలో కాపు, తెలగ, బలిజ, ఒంటరి కులాల పట్ల పూర్తి కుల వివక్షతను చూపుతున్నారని కాపు ఐక్య వేదిక రాష్ట్ర చైర్మన్ రావి శ్రీనివాస్ ఆరోపించారు. బుధవారం గాంధీనగర్ ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వంలో కాపు సామాజిక వర్గానికి ఇతర కులాలకు పూర్తి అన్యాయం జరిగిందని కూటమి ప్రభుత్వంలో ఆయన న్యాయం జరుగుతుందన్న ఆశతో జనసేన అధినేత పవన్ కళ్యాణ్ నమ్మి కూటమిని పెద్ద ఎత్తున ఆదరించి అధికారంలోకి తీసుకురావడం జరిగింది అన్నారు. అయితే కూటమి పాలనలో పారదర్శకత లేదని కాపులు పట్ల కుల వివక్ష పాలన గుడ్ గవర్నెన్స్ కాదని ఉదాహరణలతోనూ శాస్త్రీయంగా మంత్రివర్గ ఉప సంఘం ముందు నిరూపిస్తామని, అలా నిరూపించ లేకపోతే తాము ప్రభుత్వాన్ని బహిరంగ క్షమాపణ చెప్పటానికి సిద్ధమని తెలిపారు.ప్రధానంగా బీసీలకు కానీ ఓసీలకు కానీ ఇబ్బంది లేకుండా కాపు, తెలగ, బలిజ, ఒంటరి కులాల వారికి మహారాష్ట్రలో మరాఠాలకు అమలు చేస్తున్న మాదిరిగా 10% ప్రత్యేక రిజర్వేషన్ జనాభా ప్రాతిపదిగా అమలు చేయాలన్నారు కాపు కార్పొరేషన్ కు ఎన్నికల హామీ మేరకు ఏడాదికి ?3,000 కోట్లు చొప్పున సత్వరమే నిధుల విడుదల చేయటంతో పాటు కార్పొరేషన్ డైరెక్టర్లను వెంటనే నియమించాలన్నారు. కాపు కులానికి చెందిన స్వాతంత్ర సమరయోధులు మహనీయుల ప్రముఖుల పట్ల కుల వివక్షత విడనాడాలన్నారు. కన్నెగంటి హనుమంతు పల్నాడు జిల్లా అని వంగవీటి మోహన రంగా కృష్ణాజిల్లా అని నామకరణం చేయాలన్నారు. శ్రీకృష్ణదేవరాయల వారి జయంతి వర్ధంతిలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలన్నారు. ఏపీలో రిజర్వేషన్ల అమల్లో సమధర్మాన్ని సమన్యాయాన్ని సామాజిక న్యాయాన్ని పాటిస్తూ ప్రభుత్వం విశ్వక్షపాతంగా తల్లిదండ్రులు పాత్ర పోషించాలన్నారు. జనాభా ప్రాతిపదికన అందరికీ విద్య ఉద్యోగ ఉపాధి రాజకీయ అవకాశాలు కల్పించాలన్నారు.విద్యా ఉద్యోగాల్లో ఒకే రిజర్వేషన్ విధానాన్ని యూనిఫామ్ రీతిలో అమలు చేయాలన్నారు.తమ న్యాయమైన కోర్టులను రేపు జరగనున్న మంత్రివర్గ సమావేశంలో చర్చించి సానుకూల నిర్ణయం తీసుకుని ప్రత్యేక మంత్రుల కమిటీని ఏర్పాటు చేయాలని, లేకుంటే భవిష్యత్తు కార్యాచరణ చేపడతామని హెచ్చరించారు.ఈ సమావేశంలో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జానపాముల నాగేంద్ర కుమార్, రాష్ట్ర కన్వీనర్ బోడపాటి పెదబాబు, కాకిలేటి హరినాథ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆపరేషన్ సింధూర్ పట్ల ప్రజలు అప్రమత్తం గా ఉండాలి

-కలెక్టర్ మహేష్ కుమార్



**అమలాపురం మే 7 మనం ప్రతినిధి :** ఆపరేషన్ సింధూర్ జరుగుతున్న దృష్ట్యా ప్రజల్లో అవగాహన కల్పించి అప్రమత్తం గా ఉండాలని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ అధికారులకు సూచించా రు బుధవారం రాష్ట్ర ముఖ్యమంత్రి అమరావతి నుండి వివిధ జిల్లాల కలెక్టర్లు ఎస్పీలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి ఆపరేషన్ సింధూర్ కార్యక్రమాల పై అవగాహన కల్పించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడు తూ ఆపరేషన్ సింధూర్ నేపథ్యంలో ప్రజలు సంయమనం పాటించాలని 24/7 కంట్రోల్ రూములు ఏర్పాటు చేయాలని సముద్ర తీరం వెంబడి మరింత అప్రమత్తంగా ఉండాలని అధికారులకు సూచించా రు.పరిస్థితులు అనుగు ణంగా సున్నిత త్వంతో వ్యవహరించాల న్నారు. అసత్య ప్రచారాలు, వందతులు నమ్మవ ద్దనీ ప్రజలకు విజ్ఞప్తి చేయాల న్నారు ఎటు వంటి అవాం ఛనీయ సంఘటనలకు తావు లేకుండా అప్రమత్తంగా ఉండాలన్నారు.ఆపరేషన్ సింధూర్ పరిస్థితులను ఎదుర్కొనేందుకు శాఖలు సమన్వయంతో పనిచే యాలన్నారు యుద్ధ హెచ్చరికల దృష్ట్యా ప్రమాదాల నుండి పౌరులను ఆస్తుల రక్షణ చర్యలు చేపట్టాలన్నారు ఈ క్రమంలో అత్యవసర సేవలు అందు బాటులో ఉండే విధంగా అగ్నిమా పక, వైద్య మరియు రెస్క్యూ సేవలు అందించడానికి సిద్ధం కావాల న్నారు. పౌర సమాజాన్ని అప్రమత్తం చేయడంలో పూర్తి స్థాయిలో సన్నద్ధం గా ఉండాలన్నారు ప్రజల్లో ఎటువంటి ఆందోళన లేకుండా చూడాలని, వాస్తవ పరిస్థితిని ఎప్పటికప్పుడు సూచనలను సలహాలను ప్రజలకు అందించాలన్నా రు ప్రభుత్వం ద్వారా జారీ చేసే యుద్ధ వాతావరణ స్థానిక వార్తలు, ప్రభుత్వ హెచ్చరికలు అధికారిక ప్రకటనలను అనుసరించాలన్నారు జిల్లా వ్యాప్తంగా వంతెనలు, పరిశ్రమలు, ఇతర ప్రాంతాల్లో విధ్వంసకర దాడులు జరిగే అవకాశం ఉంటుందన్నారు ఈ కార్య క్రమంలో జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ బి కృష్ణారావు తదితరు లు పాల్గొన్నారు

# జిల్లాలో సముద్రపు నాచు (సీ వీడ్ )
# సాగు పైలట్ ప్రాజెక్టుకు రంగం సిద్ధం

- జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో అనువైన ప్రాంతాల పరిశీలన..
- సముద్రపు నాచు సాగులో నిపుణులు, సీఎస్ఐఆర్, సి ఎస్ ఎం సి ఆర్ ఐ, మండపం, తమిళనాడు శాస్త్రవేత్తల ఆధ్వర్యంలో క్షేత్రస్థాయిలో పర్యటనలు..
- రెండు రోజులపాటు జిల్లా అంతా పర్యటించి కలెక్టర్కు నివేదిక సమర్పించనున్న నిపుణుల బృందం .
- సముద్ర తీరప్రాంత ప్రజలకు స్థిరమైన ఆదాయం కల్పించే దిశగా చర్యలు.



అమలాపురం మే 7 మనం ప్రతినిధి : తీర ప్రాంత రైతుల ఆదాయాన్ని పెంచేందుకు, పర్యావరణ అనుకూలమైన ఉపాధి అవకాశాలను కల్పించేందుకు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో సముద్రపు నాచు సాగును (సి వీడ్ ఫామింగ్) పైలెట్ ప్రాజెక్టుగా చేపట్టేందుకు జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ ప్రణాళికలు రచిస్తున్నారు. ఈ మేరకు నిపుణులతో సమావేశాలు నిర్వహించి ప్రభుత్వ విభాగాల సమన్వయంతో ప్రాజెక్టును అమలు చేయడానికి ముందడుగులు వేస్తున్నారు. సముద్రపు నాచు సాగు పైలెట్ ప్రాజెక్టుకు సంబంధించి బుధవారం అమలాపురం కలెక్టరేట్లో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన తమిళనాడు మండపం లోని సీఎస్ఐఆర్, సి ఎస్ ఎం సి ఆర్ ఐ లో శాస్త్రవేత్తగా పనిచేస్తున్న సముద్రపు నాచు జాతులలో అనుభవమున్న డాక్టర్ సతీష్, జిల్లా మత్స్యశాఖ, అటవీ శాఖ అధికారులు, రెవెన్యూ ఇతర నిపుణులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. సముద్రపు నాచు పెంపకంతో రైతులకు సమాచాలకు పర్యావరణానికి ప్రయోజనం చేకూరుతుందని ఆ దిశగా జిల్లాలో సముద్రపు నాచు పెంపకానికి శ్రీకారం చుడుతూ సముద్ర తీరం వెంబడి అనువైన ప్రాంతాలను ఎంపిక చేయడానికి అధ్యయన పర్యటనలు నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ వెల్లడించారు. ఈ పైలట్ ప్రాజెక్టులో భాగంగా సముద్రపు నాచు సాగుకు అనువైన ప్రాంతాలను గుర్తించడం ముఖ్యమైన అంశమన్నారు. సముద్రపు జలాలలో సంబంధిత సాగును చేపట్టాలా లేదా తీర ప్రాంతాలలో కృత్రిమంగా ఉప్పునీటి చెరువులను ఏర్పాటు చేసి సాగు చేసే అంశంపై నిపుణుల క్షేత్రస్థాయిలో పర్యటించి అనువైన ప్రదేశాలను గుర్తిస్తారని కలెక్టర్ తెలిపారు. సమావేశం అనంతరం, కాట్రేనికోన మండలంలోని కొత్తపాలెం, పల్లం, నీళ్లరేవు, చిరయానం, గచ్చకాయలపొర,ఉప్పలగుప్తం మండలంలోని ఎన్ కొత్తపల్లి, ఎస్ యానం, వాసాల తిప్ప,మామిడికుదురు మండలంలోని గోగన్నమఠం కరవాక గొల్లపాలెం తూర్పు పాలెం, సఖినేటిపల్లి మండలంలోని చింతల మోరి, కేశవదాసు పాలెం అంతర్వేది, గొంది ఎన్ రామేశ్వరం కొమరగిరిపట్నం ఓడరేవు రెబ్బనపల్లి తదితర గ్రామాలలో సముద్రపు నాచు సాగుకు అనువైన ప్రదేశాలను గుర్తించేందుకు డాక్టర్ సతీష్ నేతృత్వంలోని నిపుణులు, సంబంధిత శాఖల అధికారులు మే 7 నుంచి 8 వరకు స్థల పరిశీలన చేపట్టడానికి బయలుదేరారు . మే 8 గురువారం రోజున క్షేత్రస్థాయి పర్యటన పూర్తి చేసుకొని జిల్లా కలెక్టర్కు పూర్తి అధ్యయన నివేదికను సమర్పించనున్నారు.

**ప్రధానంగా సాగు చేయనున్న సముద్రపు నాచు జాతులు**

కప్ప ఫైకస్ అల్వారెజీ – దీని ద్వారా కేరాజినన్ అనే పదార్థాన్ని పొందుతారు. ఇది ఆహార పదార్థాలు, ఔషధాలు, సౌందర్య సాధనాలలో స్థిరపరచే పదార్థంగా ఉపయోగిస్తారు.

గ్రాసిలేరియా ఎడ్యులిస్ – దీని ద్వారా ఆగర్ అనే పదార్థాన్ని తయారుచేస్తారు. ఇది మైక్రో బయాలజీ లాభాలు, ఆహార పరిశ్రమ మరియు ఔషధాల తయారీలో విస్తృతంగా ఉపయోగిస్తారు. అంతేకాకుండా రెండు జాతులు కూడా పంటల సాగులలో రసాయన ఎరువులకు ప్రత్యామ్నాయంగా పంటల వృద్ధిని పెంచే సహజ ఉత్పత్తులైన జీవ వృద్ధి ఉద్దీపకాలు (బయో స్టిములెంట్) గా కూడా ఉపయోగిస్తారు.

**ఆదాయం, పర్యావరణ ప్రయోజనాలు ......**

జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ఈ సముద్రపు నాచు సాగు తీర ప్రాంత ప్రజలకు స్థిరమైన ఆదాయం కల్పిస్తుందన్నారు. దీంతోపాటు కార్బన్ శోషణ(కార్బన్ అబ్సెర్షన్ ) చేయడం ద్వారా సముద్ర జీవవైవిద్యం పెంపు, పర్యావరణ పరిరక్షణలో కీలక పాత్ర పోషిస్తుంది అన్నారు.

**లబ్ధిదారుల ఎంపిక, నిధుల సమకూర్పు ....**

అనువైన ప్రదేశాలను ఎంపిక చేసిన తర్వాత డి ఆర్ డి ఏ, మత్స్యశాఖ ఆధ్వర్యంలో సముద్ర తీర ప్రాంతాలలోని స్వయం సహాయక సంఘాల మహిళలు, సాంప్రదాయ మత్స్యకారులు, యువకులలో ఔత్సాహికులను గుర్తించి వారికి సముద్రపు నాచు సాగులో శిక్షణ ఇవ్వడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. ఈ ప్రాజెక్టుకు గ్రీన్ క్లైమేట్ ఫండ్ మరియు నాబార్డ్ నిధులు సమకూర్చనున్నాయన్నారు. ఈ రెండు సంస్థలు పర్యావరణ అనుకూల గ్రామీణ జీవనోపాధి ప్రోత్సాహక కార్యక్రమాలకు మద్దతు ఇవ్వనున్నాయని కలెక్టర్ స్పష్టం చేశారు.

**డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ప్రత్యేకత ...**

సమృద్ధమైన సముద్ర జలాలు, అనుకూలమైన తరంగ ప్రవాహాలు, పుష్కలమైన పోషకాలు కలిగిన కోనసీమ తీర ప్రాంతం సముద్రపు నాచు సాగుకు అనుకూలమైనదని, పైలెట్ ప్రాజెక్టు విజయవంతం అయితే ఇతర మండలాల్లోకి విస్తరించి రాష్ట్రానికి ఆదర్శంగా నిలిచే అవకాశం ఉందని కలెక్టర్ తెలిపారు. మెరైన్ రీసెర్చ్ సంస్థలు, ఫిషరీస్ విశ్వవిద్యాలయాల తో కలిసి శాస్త్రీయ మార్గదర్శకాలను పాటిస్తూ ఈ ప్రాజెక్టును అమలు చేసేందుకు కృషి చేస్తున్నామని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమం భారత ప్రభుత్వ బ్లూ ఎకానమీ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ సుస్థిరమైన గ్రామీణ అభివృద్ధి లక్ష్యాలకు అనుగుణంగా ఉండేవిధంగా రూపుదిద్దుతామని కలెక్టర్ పేర్కొన్నారు. అమలాపురం కలెక్టరేట్లో నిర్వహించిన సమావేశంలో సీఎస్ఐఆర్ మండపం శాస్త్రవేత్త డాక్టర్ ఎల్ సతీష్, అమలాపురం ఆర్డీవో కే మాధవి, జిల్లా ఫిషరీస్ అధికారి పీవీ శ్రీనివాసరావు, డి ఆర్ డి ఏ పి డి నాగేశ్వరరావు, కాకినాడ మత్స్యశాఖ ట్రైనింగ్ కేంద్రం ప్రిన్సిపల్ చంద్రశేఖర్ రెడ్డి, జిల్లా అటవీ శాఖ అధికారి ఎంవి ప్రసాద్ రావు, నాబార్డ్ జిల్లా మేనేజర్ స్వామి నాయుడు, జిల్లా వ్యవసాయ అధికారి వి బోసు బాబు, గ్రీన్ క్లైమేట్ ఫండ్ ప్రతినిధి శ్రీహర్ష, శాస్త్రవేత్తలు ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నూతన హంగులతో శంకర్ విలాస్ ఆర్వోబీ నిర్మాణం









నాడు అరాచకం నేడు అభివృద్ధి పథం

గుంటూరులో శంకర్ విలాస్ పై వంతెన (ఆర్వోబి) శంకుస్థాపన కార్యక్రమంలో జిల్లా ఇన్ ఛార్జి మంత్రి కందుల దుర్గేష్ వెల్లడి


ప్రజల దశాబ్దాల అవసరాన్ని గుర్తించి అందుకు బాటలు వేసిన కూటమి ప్రభుత్వానికి ధన్యవాదాలు

గుంటూరు జిల్లా అభివృద్ధిలో కేంద్ర సహాయ మంత్రి డా. పెమ్మసాని చంద్రశేఖర్, స్థానిక శాసనసభ్యుల భాగస్వామ్యాన్ని అభినందించిన మంత్రి దుర్గేష్

దేశ సమైక్యత కోసం, రాష్ట్ర అభివృద్ధికి పునరంకితమవుదామని పిలుపునిచ్చిన మంత్రి దుర్గేష్

**గుంటూరు మే 7 మనం బ్యూరో :** ఎన్నో సవాళ్లను అధిగమించి గుంటూరు నగరంలో నూతన హంగులతో రూపుదిద్దుకుంటోన్న శంకర్ విలాస్ పైవంతెన (ఆర్వోబీ) నిర్మాణం జిల్లా అభివృద్ధికి బాటలు వేయనుందని గుంటూరు జిల్లా ఇంచార్జి మంత్రి కందుల దుర్గేష్ వెల్లడించారు. బుధవారం గుంటూరు జిల్లాలోని శంకర్ విలాస్ పై వంతెన (ఆర్వోబి) శంకుస్థాపన కార్యక్రమంలో మంత్రి దుర్గేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ గుంటూరు జిల్లా అభివృద్ధిలో కేంద్ర సహాయ మంత్రి డా. పెమ్మసాని చంద్రశేఖర్, స్థానిక శాసనసభ్యుల భాగస్వామ్యాన్ని అభినందించారు. భవిష్యత్ అవసరాల మేరకు కొత్త ఆర్వోబీని నిర్మించాలన్న ప్రజల దశాబ్దాల అవసరాన్ని గుర్తించి అందుకు బాటలు వేసిన కూటమి ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. ఎంతో కాలంగా ప్రజలందరూ ఎదురుచూసిన బ్రిడ్జి నిర్మాణం చేయడం అసాధారణమైన విషయమన్నారు. చరిత్ర కలిగిన ఈ బ్రిడ్జి మరెన్నో కాలాల పాటు ప్రజలకు సేవలందిస్తుందన్నారు. గుంటూరు జిల్లా ఎంపీ, కేంద్రమంత్రి పెమ్మసాని చొరవతో గుంటూరు ప్రజల చిరకాల వాంఛ నెరవేరడం, ప్రస్తుతం తాను గుంటూరు ఇంచార్జి మంత్రిగా ఉన్న సమయంలో ఇలాంటి అభివృద్ధి కార్యక్రమం జరగడం తన అదృష్టంగా భావిస్తున్నానన్నారు.. ఎన్నో ఏళ్లుగా అపరిష్కృతంగా ఉన్న సమస్యలకు ఇక్కడి ప్రజాప్రతినిధులు చూపిస్తున్న కృషిని మంత్రి దుర్గేష్ కొనియాడారు. తద్వారా జిల్లా అభివృద్ధి పథంలో ముందుకు సాగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. దీర్ఘకాలిక ప్రయోజనాల నేపథ్యంలో నిర్మించిన శంకర్ విలాస్ బ్రిడ్జికి సహకరించిన బాధితులకు ప్రత్యామ్నాయం చూపించాల్సిన అవసరముందని అభిప్రాయపడ్డారు. బాధితుల జీవనోపాధికి ఇబ్బంది లేకుండా అవకాశం కల్పించాలని సూచించారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ విజన్ ఉన్న నాయకత్వానికి, విజన్ లేని నాయకత్వానికి తేడాను ప్రజలు గమనించాలన్నారు. ప్రస్తుతం ఆ తేడా స్పష్టంగా కనిపిస్తోందని మంత్రి దుర్గేష్ అన్నారు. గడిచిన ఐదేళ్ల కాలంలో కక్ష సాధింపుకే ప్రాధాన్యమిచ్చారు తప్ప అభివృద్ధికి స్థానం ఇవ్వలేదని పేర్కొన్నారు. గత ప్రభుత్వంలో అరాచకం రాజ్యమేలిందన్నారు. కానీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం నూటికి నూరు శాతం సరైన దార్శనికతతో, 20,30 ఏళ్ల తర్వాత రాష్ట్రం ఎలా అభివృద్ధి చెందాలన్న సూక్ష్మ ప్రణాళికతో, అద్భుతమైన అభివృద్ధి కార్యక్రమాలతో, ప్రజలకు ఉపయోగపడే సంక్షేమ కార్యక్రమాలను సమ్మిళితం చేసి నడుస్తోందని వెల్లడించారు. అందులో భాగంగా అధికారంలోకి వచ్చిన 10 నెలల కాలంలో రాష్ట్రంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయన్నారు. సీఎం చంద్రబాబునాయుడుకు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అందిస్తున్న సహకారం గురించి వివరించారు. ఈ సందర్భంగా దేశంలోనే నంబర్ 1 విజనరీగా పేరొందిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఒకవైపు, పేదవారి కంట కన్నీరు తుడవడమే లక్ష్యంగా రాజకీయాల్లోకి ముందడుగు వేస్తున్న డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ మరోవైపు, ప్రపంచంలోనే ఉక్కు మనిషిగా పేరొందిన నరేంద్రమోదీ నాయకత్వం ఇంకోవైపు..వీళ్లందరి నేతృత్వంలో కూటమి ప్రభుత్వం డబుల్ ఇంజినీర్ సర్కార్ గా పయనిస్తోందని, రాష్ట్రం సర్వతోముఖాభివృద్ధి చెందుతుందని మంత్రి దుర్గేష్ అన్నారు. దేశ సమైక్యత కోసం, రాష్ట్ర అభివృద్ధికి పునరంకితమవుదామని పిలుపునిచ్చారు

## అనధికార లే "అవుట్"కు ఫ్లెక్సీ ఏర్పాటు





**కాట్రేనికోన మే 7 మనం న్యూస్ :** కాట్రేనికోన పంచాయతీ పరిధిలోని పలు అనధికార లేఅవుట్కు అనుమతులు లేవంటూ పంచాయతీ అధికారులు ఫ్లెక్సీ ఏర్పాటు చేశామని పంచాయతీ కార్యదర్శి జెవి వి సత్యనారాయణ తెలిపారు కాట్రేనికోన పంచాయితీ సిబ్బంది మంగళవారం ఏర్పాటు చేసిన ఫ్లెక్సీ లకు ప్రజల్లో చర్చకు దారితీసింది అలాగే వ్యవసాయేతర భూమిగా మార్చాల్సి ఉంది.ఇవేవీ చేయకుండా లేఅవుట్ లను వేయడంతో కొనుగోలు చేసిన లబ్ధిదారులకు ఇబ్బందులు పడుతున్నారని అవేదన వ్యక్తం చేశారు ఈ క్రమంలోనే లే అవుట్ కు అనుమతులు లేవంటూ పంచాయతీ సిబ్బంది ఫెక్సీ ఏర్పాటు చేశారు,అయితే గతంలో మాదిరి కాకుండా నిబంధనలు అమలయ్యేలా సంబంధిత ఉన్నతాధికారుల ఉత్తర్వుల మేరకు ఫ్లెక్సీ ఏర్పాటు చేసినట్లు సంబంధిత వర్గాల ద్వారా సమాచారం. కాట్రేనికోన పంచాయతీ పరిధిలో ఎనిమిది ప్రాంతాల్లో నిబంధనలు పాటించకుండా లే అవుట్ నిర్మాణాల చేపట్టారని పంచాయతీ కార్యదర్శి సత్యనారాయణ తెలిపారు.

## ధాన్యం మద్దత్తు ధరకు కొనుగోలు చేయాలనీ కోరుతూ వైసీపీ దీక్ష



**అమలాపురం మే 7 మనం ప్రతినిధి:** డాక్టర్ బి.ఆర్ అంబెద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద జిల్లా అధ్యక్షులు చీర్ల జగ్గిరెడ్డి ఆధ్వర్యంలో ఇటీవల అకాల వర్షాలకు తడిసిన ధాన్యం పూర్తి స్థాయిలో ప్రభుత్వం మద్దత్తు ధర కు కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తూ బుధవారం వైసీపీ ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా తడిచిన, రంగు మారిన ధాన్యం ను ప్రభుత్వం మద్దత్తు ధరకు కొనుగోలు చేయాలనీ, రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు కార్యక్రమం లో తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షులు చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ ,అమలాపురం నియోజకవర్గ కో ఆర్డినేటర్ పినిపే శ్రీకాంత్ ,ఎం.ఎల్.సి తోట త్రిమూర్తులు ,ఎం.ఎల్.సి బొమ్మి ఇశ్రాయేలు, ఎం.ఎల్.సి కుడుపూడి సూర్యనారాయణ రావు ,రాజోలు కో ఆర్డినేటర్ గొల్లపల్లి సూర్యారావు ,పి.గన్నవరం కో ఆర్డినేటర్ గన్నవరపు శ్రీనివాసరావు ,రామచంద్రపురం కో ఆర్డినేటర్ పిల్లి సూర్య ప్రకాష్ ,ముమ్మిడివరం కో ఆర్డినేటర్ పొన్నాడ సతీష్,జిల్లా పరిషత్ చైర్మన్ విప్పర్తి వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు...


## హనుమాన్ జంక్షన్ లో ఘనంగా జరిగిన వాసవీ మాత జయంతి వేడుకలు





**హనుమాన్ జంక్షన్, మే 7 మనం న్యూస్ :** జై వాసవి జై జై వాసవి శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి జయంతి సందర్భంగా బుదవారం హనుమాన్ జంక్షన్ వాసవీ కన్యకా పరమేశ్వరీ కళ్యాణ మంటపంలో 108 మంది ఆర్యవైశ్య మహిళలచే సామూహిక కుంకుమ పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఉదయం ఏడు గంటల నుంచి అమ్మవారికి పంచామృతాభిషేకము సాయంత్రం అంగరంగ వైభవంగా గ్రామోత్సవం నిర్వహించారు. వాసవీ మాత ఆలయ కమిటీ ప్రెసిడెంట్ బొమ్మిశెట్టి రామారావు, కళ్యాణ మండపం ప్రెసిడెంట్ చామర్తి రాంబాబు , బాపులపాడు మండల ఆర్య వైశ్య సంఘం అధ్యక్షుడు కొనకళ్ళ రాజశేఖర్, వి. వెంకటేశ్వరావు , వాసవి జాగృతి ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ చామర్తి లోక నాథ్ , నారికమల్లి ప్రసాద్, రామకృష్ణ ,తదితరులు పాల్గొన్నారు.

## డయాబెటిస్ ఉన్నవారు కొబ్బరి నీళ్లు తాగవచ్చా.. నిపుణులు ఏమంటున్నారంటే..




వేసవి కాలంలో చాలా మంది ఎక్కువగా కొబ్బరి నీరు తాగడానికి ఇష్టపడతారు. ఎందుకంటే ఇది సహజమైన, ఆరోగ్యకరమైన పానీయం. ఇందులో పోషకాలు పుష్కలంగా ఉంటాయి. అయితే, డయాబెటిస్ రోగుల విషయానికి వస్తే చాలా మంది దీనిని తాగడం సరైనదేనా లేదా అని ఆలోచిస్తారు. కొబ్బరి నీళ్లలో పొటాషియం, మెగ్నీషియం, కాల్షియం, సోడియం వంటి ఖనిజాలు కనిపిస్తాయి. ఇవి శరీరంలోని ఎలక్ట్రోలైట్లను సమతుల్యం చేస్తాయి. ఇది కాకుండా, ఇందులో సహజ చక్కెర ఉంటుంది. కానీ చాలా తక్కువ పరిమాణంలో ఉంటుంది. 100 మి.లీ కొబ్బరి నీళ్లలో దాదాపు 2.5 నుండి 3 గ్రాముల సహజ చక్కెర ఉంటుంది. ఇది సాధారణంగా డయాబెటిక్ రోగులకు ఎక్కువ అని పరిగణించబడదు. కానీ ఇక్కడ గమనించవలసిన విషయం ఏమిటంటే కొబ్బరి నీరు ఎంత తాగుతున్నారు? ఎప్పుడు తాగుతున్నారు అనేది ముఖ్యం.

డయాబెటిస్ ఉన్నవారు కొబ్బరి నీళ్లు తాగవచ్చా?

కొబ్బరి నీటిని సహజమైన శక్తివంతమైన పానీయంగా పరిగణిస్తారు. వేసవిలో శరీరాన్ని చల్లబరచడంలో, నిర్జలీకరణాన్ని నివారించడంలో, ఎలక్ట్రోలైట్ సమతుల్యతను కాపాడుకోవడంలో ఇది పెద్ద పాత్ర పోషిస్తుంది. కొబ్బరి నీటిలో సహజంగా లభించే చక్కెర పరిమాణం ఎక్కువగా ఉండదు. ఒక కప్పు కొబ్బరి నీళ్లలో (సుమారు 240 మి.లీ) దాదాపు 6–7 గ్రాముల సహజ చక్కెర ఉంటుంది. ఇది పరిమిత పరిమాణంలో తీసుకుంటే డయాబెటిక్ రోగులకు ఎలాంటి హాని ఉండదని నిపుణులు చెబుతున్నారు.

కొబ్బరి నీళ్లలో తక్కువ గ్లైసెమిక్ ఇండెక్స్ ఉందని, ఇది రక్తంలో చక్కెరను అకస్మాత్తుగా పెంచే ఆహారాల జాబితా నుండి దానిని ప్రత్యేకంగా ఉంచుతుందని డయాబెటిస్ నిపుణులు, పోషకాహార నిపుణులు అంటున్నారు. అంటే దీన్ని తాగడం వల్ల రక్తంలో చక్కెర నెమ్మదిగా విడుదల అవుతుంది. ఇది డయాబెటిక్ రోగులకు హాని కలిగించదు.

## ఆస్తమాకు కారణాలు ఏమిటి.. ఈ లక్షణాలను తేలికగా తీసుకోకండి..



ఉబ్బసం అనేది వాయుమార్గాల వాపు. సంకుచితం వల్ల కలిగే దీర్ఘకాలిక ఊపిరితిత్తుల వ్యాధి. ఈ వ్యాధి కారణంగా శ్వాస తీసుకోవడం కష్టమవుతుంది. ఈ వ్యాధి గురించి అవగాహన పెంచడానికి ప్రతి సంవత్సరం మే నెల మొదటి మంగళవారం ప్రపంచ ఆస్తమా దినోత్సవాన్ని జరుపుకుంటారు. ఈ సంవత్సరం ఈ దినోత్సవాన్ని మే 6న జరుపుకుంటున్నారు. అయితే, అసలు ఆస్తమా కారణాలు ఏమిటి? ఈ వ్యాధి లక్షణాలు ఏంటి అనే విషయాలను ఇప్పుడు తెలుసుకుందాం..

**ఆస్తమాకు కారణాలు ఏమిటి?**

1) అలెర్జీలు

కొంతమందికి ఇతరులకన్నా అలెర్జీలు వచ్చే అవకాశం ఎక్కువగా ఉంటుంది. దుమ్ము కణాలు, పెంపుడు జంతువుల వెంట్రుకలు, బూజు వంటి అలెర్జీ కారకాలు ఆస్తమాను ప్రేరేపిస్తాయి.

2) కుటుంబం నుండి

మీ తల్లిదండ్రుల్లో ఒకరికి ఆస్తమా ఉంటే మూడు నుండి ఆరు రెట్లు ఎక్కువగా మీకు ఆస్తమా వచ్చే అవకాశం ఉంది.

3) ధూమపానం

సిగరెట్ పొగ వాయుమార్గాలను చికాకుపెడుతుంది. ధూమపానం చేసేవారికి ఆస్తమా వచ్చే ప్రమాదం ఎక్కువగా ఉంటుంది. అంతేకాకుండా, గర్భధారణ సమయంలో ధూమపానం చేసిన తల్లులు కూడా ఆస్తమాతో బాధపడే అవకాశం ఉంది.

4) వైరల్ శ్వాసకోశ ఇన్ఫెక్షన్

వైరల్ శ్వాసకోశ ఇన్ఫెక్షన్లు ఉన్న కొంతమంది పిల్లలు పెద్దయ్యాక ఉబ్బసంతో బాధపడే అవకాశం ఉంది.

5) వాయు కాలుష్యం

వాయు కాలుష్యానికి గురికావడం వల్ల ఆస్తమా ప్రమాదం పెరుగుతుంది. పట్టణ ప్రాంతాల్లో పెరిగిన లేదా నివసించే వ్యక్తులకు ఆస్తమా వచ్చే ప్రమాదం ఎక్కువగా ఉంటుంది.

**ఈ లక్షణాలను తేలికగా తీసుకోకూడదు...**

శ్వాస ఆడకపోవడం లేదా గురక వేగంగా పెరగడం..ఇన్హేలర్ ఉపయోగించిన తర్వాత కూడా మెరుగుదల లేదు. ఏ పని చేయకుండానే ఊపిరి ఆడకపోవడం. అధిక చెమట, ముఖం, పెదవులు లేదా గోర్లు పాలిపోయిన లేదా నీలం రంగులోకి మారడం.

# చెరువుల్లో కోళ్ళ వ్యర్థాలు

కలుషితమౌతున్న భూగర్భ జలాలు, పర్యావరణం

పంటలు పండక ఆందోళన చెందుతున్న రైతులు

చౌడు భూములుగా మారుతున్న పరిసర పంట భూములు

తూతూ మంత్రంగా నోటీసులు జారీ – పట్టించుకోని మత్స్య, రెవెన్యూ శాఖాధికారులు





రాజమహేంద్రవరం, మే 7, మనం న్యూస్ : తూర్పుగోదావరి జిల్లాలో పలు చెరువుల్లో కోళ్ళ మాంసపు వ్యర్థాలను చేపలకు ఆహారంగా వినియోగిస్తు ప్రజల ఆరోగ్యాలతో చలగాటమాడుతున్నారు. వారిచ్చే తాయిలలకు ఆశపడి అధికారులు సైతం నిబంధనలకు నీళ్ళోదులుతున్నారు. వివరాల్లోకి వెళితే రాజమహేంద్రవరం రూరల్ కడియం మండలం జేగురుపాడు గ్రామ పంచాయతీ పరిధిలో గల సుమారు 10 ఎకరాల చేపల చెరువుల్లో తక్కువ ఖర్చుతో ఎక్కువ లాభాలు ఆర్జించాలన్న దురాశతో పార్థ సారధి అనే వ్యక్తి చేపలకు మేతగా కోడి మాంసపు వ్యర్థాలను భారీ స్థాయిలో వినియోగిస్తున్నారు. మత్స్య శాఖ జిల్లా ప్రధాన కార్యాలయానికి అతి చేరువలో ఉన్న ఈ చెరువుల్లోనే ఈ చికెన్ వ్యర్థాల దందా ఇలా ఉంటే జిల్లా వ్యాప్తంగా ఉన్న చెరువుల్లోనే ఏ స్థాయిలో ఉంటుందో అర్థం చేసుకోవచ్చు. అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో ఈ దందా మూడు పువ్వులు ఆరు కాయలుగా యథేచ్ఛగా కొనసాగుతోంది. రాజమహేంద్రవరం కేంద్రంగా చికెన్ వ్యర్థాలు అనపర్తి, బిక్కవోలు, ద్వారపూడి, కొవ్వూరు తదితర ప్రాంతాలకు చేపల చెరువులకు కోళ్ల వ్యర్థాలను తరలించేందుకు దుకాణదారులతో కొందరు ఒప్పందం చేసుకుంటున్నారు. ప్రతి నిత్యం వ్యానుల్లో చికెన్ దుకాణాల నుంచి వ్యర్థాలను సేకరించి తీసుకువెళ్లి చేపల చెరువుల్లో మేతగా వేస్తున్నారు. రైతులు లేక మరెవరైనా స్థానిక మత్స్య శాఖకు పిర్యాదు చేసినప్పటికీ నోటీసులు జారీ చేస్తామంటూ పబ్బం గడుపుతున్నారు. పలుసార్లు పిర్యాదులు చేసినప్పటికీ పట్టించుకున్న దాఖలాలు లేవని స్థానిక రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గోప్యంగా ఉండాల్సిన పిర్యాది దారుని వివరాలు కాస్తా చేపల చెరువు నిర్వహిస్తున్న వారికి అందించడంతో రైతులు భయభ్రాంతులకు గురౌతున్నారు. దీంతో పిర్యాదు చెయ్యడానికి సైతం రైతులు వెనకడుగు వేస్తున్నారు. పొలాల్లో కలుపు తీయడం, మందులు కొట్టేసమయంలో దుర్వాసన వెదజల్లుతుందని, దుర్వాసన కారణంగా కూలీలు సైతం పనులకు రావడం లేదని ఆవేదన చెందుతున్నారు. చెరువు సరిహద్దుల్లో చెరువు నీరు ఊటలు దిగడంతో భూమి అరుదల లేక పంటలుకూడా పండడం లేదని వాపోతున్నారు. చేపలు పట్టే సమయంలో ఆయా చెరువుల్లో నీళ్లను పంట కాలువల్లో (బోదుల్లో)వదలడంతో ఆ పరిసర ప్రాంతాల్లో పొలాలు సైతం సౌడు భూములుగా మారుతూ దుర్గంధం వెదజల్లుతుంది. మాత్యశాఖ అధికారులు సైతం చూసీచూడనట్లు వ్యవహరించడంతో చేపల సాగు చేస్తున్న వారికి అడ్డుఅడుపులేకుండ పోయింది. ఇప్పటికైన ఉన్నతాధికారులు చేపల చెరువుల నిర్వాహకులపై చర్యలు తీసుకోవాలని పలువురు రైతులు కోరుతున్నారు..